## సిఎం పర్యటన నేపథ్యంలో స్థల పరిశీలన




కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త: నవంబర్ నెలలో కరీంనగర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన ఉండే అవకాశం ఉండటంతో జిల్లా యంత్రాంగం పలుచోట్ల స్థలాన్ని శనివారం పరిశీలించారు.


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 17, నవంబర్ 2024 16 పేజీలు


## గ్రూప్ - 3 పరీక్ష నిర్వహణకు

# పకడ్బందీ చర్యలు



### కలెక్టర్ పమేలా సత్పతి • 56 పరీక్ష కేంద్రాల ఏర్పాటు



2 లో..

కరీంనగర్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లాలో 17, 18 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్ 3 పరీక్షలు సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఈ మేరకు పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, రూట్ అధికారులు, ప్రాంతీయ కోఆర్డినేటర్లకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు. జిల్లాలో గ్రూప్ 3 పరీక్ష ఏర్పాట్లను శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా పరీక్షను నిర్వహించాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి సమాచారం, సహాయం కావాలన్నా వెంటనే ప్రాంతీయ కోఆర్డినేటర్ల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లు, శాఖాధికారులు, రూట్ అధికారులు, రీజనల్ కోఆర్డినేటర్‌లతో సమన్వయంతో ఉండాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని ప్రతి హాల్ లో 24 మంది అభ్యర్థులకు సీటింగ్ అరేంజ్మెంట్, నిబంధనల మేరకు చేయాలని అన్నారు.




2 లో

అప్పులు తెచ్చి పెట్టిన పంచాయతీ కార్యదర్శులు

జీతాలతో అప్పులు కడుతున్నామంటూ కార్యదర్శుల ఆవేదన

## పంచాయతీల్లో

# ఖజానా ఖాళీ

కొనరావుపేట, ప్రభాతవార్త: సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిపోవడంతో గ్రామాలలో ప్రత్యక్ష అధికారులకు పరిపాలన బాధ్యతలు అప్పగించారు. ప్రత్యక్ష అధికారుల పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో పంచాయతీ పాలన కొనసాగిస్తున్నారు.

## అంబుజ్‌ముడ్‌లో

# ఎన్‌కౌంటర్



2 లో..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని దండకారణ్య ప్రాంతంలో నక్సల్స్ ఎరివేత కార్యక్రమం పోలీస్ స్పెషల్ పార్టీ బలగాలకు, నిత్యకృత్యంగా మారిపోయింది. నక్సల్స్ ప్రాణాలకు సురక్షిత ప్రాంతంగా ఎన్నుకున్న దండకారణ్యం సంవత్సర కాలంగా పోలీసుల స్వాధీనంలోకి రావడంతో, మావోయిస్టు నక్సల్స్ కార్యకలాపాలకు దినదిన గండంగా మారిపోయాయి. అందులో భాగంగానే శనివారం ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని అంబుజ్‌ముడ్ దండకారణ్య అటవి ప్రాంతంలో నారాయణ్‌పూర్-కాంకేర్ సరిహద్దుల్లోని మాడ్ అటవి ప్రాంతంలో మావోయిస్టులకు, పోలీస్ బలగాలకు హోరాహోరిగా నాలుగు గంటల పాటు ఎదురుకాల్పులు జరిగినట్లు బస్తర్ ఐజి పి సుందర్‌రాజన్ ఒక ప్రకటన విడుదల చేశారు.

ఐదుగురు మావోయిస్టులు మృతి

మృతుల్లో ఇద్దరు మహిళలు

ఆయుధాలు స్వాధీనం

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో

2లో...

# రోగులకు మెరుగైన వైద్యం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలోని రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

టి హబ్ ద్వారా త్వరగా పరీక్ష ఫలితాలు వచ్చేలా చూడాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

# గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ చర్యలు

మొదటి పేజి తరువాయి...

కిటికీల వద్ద, పరీక్షా హాళ్లలో ఉన్న చెత్త, స్టడీ మెటీరియల్, పోస్టర్లు పూర్తిస్థాయిలో తొలగించాలన్నారు. పరీక్షా కేంద్రానికి కేటాయించిన అభ్యర్థుల సంఖ్య మేరకు కావాల్సిన ఫ్రిస్కింగ్ సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి మాత్రమే లోపలికి అనుమతించాలని అన్నారు. మహిళా అభ్యర్థులను చెక్ చేసేందుకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. గది నెంబర్, త్రాగునీరు, టాయిలెట్లు, పరీక్ష హాల్స్ ఎక్కడ ఉన్నాయో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. నవంబర్ 17 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1230 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 530 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1230 వరకు గ్రూప్3 పరీక్షలు జరుగుతాయని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో మొత్తం 26 వేలా 415 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారని, వీరి కోసం 56 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 830 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 130 నుంచి అనుమతించడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాల గేటు ఉదయం 930 గంటలకు, మధ్యాహ్నం 230 గంటలకు మూసి వేస్తామన్నారు..పరీక్షా కేంద్రంలోకి ఎవ్వరిని అనుమతించడం జరగదన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వంచే జారీ చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలని తెలిపారు.హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలని అన్నారు.పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, పేజర్స్, సెల్ఫోన్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్, బ్లూటూత్ డివైజెస్, వాచ్, మాథమేటికల్ టేబుల్, లాగ్ టేబుల్, హ్యాండ్ బ్యాగ్స్, జోలాస్, పౌచెస్, రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చార్ట్స్, లూజ్ షీట్స్, జువెలరీ (మంగళసూత్రం, గాజులు సంబంధ ఐటెంలు మినహాయించి), ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదన్నారు... చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని, షూస్ వేసుకోవద్దని అన్నారు.బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదని, బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ, టాటూ వంటివి పెట్టుకోవద్దని సూచించారు..ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలని అన్నారు. ఓఎంఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలని, పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళుటకు వీలులేదని, నిబంధనలు పాటిస్తూ, సజావుగా పరీక్షల నిర్వహణకు సహకరించాలని కలెక్టర్ అన్నారు.



## సిఎం పర్యటన నేపథ్యంలో స్థలపరిశీలన



మొదటి పేజి తరువాయి...

కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం, ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల మైదానం సహా పలువోట్లను సభ ఏర్పాటు కోసం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. వేదిక, ప్రజలు కూర్చునే గ్యాలరీలు, పార్కింగ్ వంటి సౌకర్యాల కోసం అనువైన స్థలాన్ని, రోడ్ మ్యాప్ ను అధికారులు కలెక్టర్ కు వివరించారు. కాగా ముఖ్యమంత్రి పర్యటన ఖరారు కావాల్సి ఉంది. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యం



మొదటి పేజి తరువాయి...

శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్లో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహించారు. మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం, ఎన్సిడి సర్వే, డయాగ్నోస్టిక్ హబ్, పాలాటివ్ కేర్, టిబి నియంత్రణ వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల ద్వారా గర్భిణీ మహిళలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. 102 అమ్మ ఒడి వాహనాల ద్వారా గర్భిణీ మహిళలు రెగ్యులర్ చెక్ అప్ కోసం ఆసుపత్రికి ముందస్తుగా తీసుకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎన్సిడి సర్వే వివరాలు బాగా జరుగుతున్నాయని, వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. రాష్ట్రంలోనే రోగులకు డయాగ్నోస్టిక్ హబ్, వైద్య పరీక్షలు నిర్వహించి, తొలి ఫలితాలు అందించడంలో పెద్దపల్లి జిల్లా మొదటి స్థానంలో ఉందని, దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. జిల్లా ఆసుపత్రులలో పాలేటివ్ కేర్ కింద అవసరమైన వారికి ఇన్ పేషంట్ సేవలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.





# అంబుజ్‌మడ్ ఎన్‌కౌంటర్

మొదటి పేజి తరువాయి...

డిఆర్జి, ఎస్టిఎఫ్, బిఎస్ఎఫ్, స్పెషల్ పార్టీ పోలీసు బలగాలు, అంబుజ్‌మడ్ దండకారణ్యంలో గాలింపు చర్యలు చేపట్టిన నేపథ్యంలో ఎదురుగా తారాసపడిన మావోయిస్టు నక్సల్స్ ఒక్కసారిగా కాల్పులకు దిగడంతో, ఇరువర్గాల మధ్య హోరాహోరిగా కాల్పులు జరిగినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. నారాయణ్‌పూర్-కాంకేర్ జిల్లాల సరిహద్దులోని మాడ్ కీకారణ్యంలో పర్వత ప్రాంతాలు ఉండడంతో, మావోయిస్టులు ఆ ప్రాంతాలను షెల్టర్ జోన్‌గా ఏర్పాటు చేసుకుని, కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని పరిశీలించగా, నలుగురు మావోయిస్టు నక్సల్స్ మృతి చెందారని, వారితో పాటు పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందు గుండు సామాగ్రి, కిట్ బ్యాగులు పోలీసులకు లభించినట్లు ఐజి పి సుందర్‌రాజన్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఇంక పూర్తి స్థాయిలో ఎంతమంది చనిపోయిన సమాచారం తెలియవల్సి ఉందన్నారు. ఈ మధ్య కాలంలో నక్సల్స్ ఏరివేత కార్యక్రమంలో ఇప్పటికే పలుమార్లు ఎదురుకాల్పులు జరిగినట్లు ఐజి సుందర్‌రాజన్ పేర్కొన్నారు. అటవి ప్రాంతంలో శనివారం ఉదయం ఇరుపక్షాల మధ్య జరిగిన తుపాకుల కాల్పుల మోతతో దండకారణ్యం దద్దరిల్లిపోయింది. పోలీసుల సంఖ్య అధికం కావడంతో, మావోయిస్టులు షెల్టర్‌లో ఉన్న ఆయుధాలను వదిలి తప్పించుకుపోయినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరోమారు తిరిగి ఎన్‌కౌంటర్ జరగడంతో ఛత్తీస్‌ఘడ్ దండకారణ్యంలో ఆదివాసీ గుడాల ప్రజలు బిక్కు బిక్కుమంటూ కాలం గడపుతున్నారు. మృతి చెందిన నక్సల్స్ ఎవర్నది వారి వివరాలు సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పంచాయతీల్లో ఖజానా ఖాళీ

మొదటి పేజి తరువాయి...

ప్రత్యక్ష అధికారుల పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో పంచాయతీ పాలన కొనసాగిస్తున్నారు. అయితే అధికారులు పాలనకు ముందే నుంచే పంచాయతీ ఖాతాలన్నీ ఖాళీగా ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయకపోవడంతో ప్రత్యక్ష పాలన కేవలం మొక్కుబడిగా సాగుతోంది. కొనరావుపేట మండలంలో 28 గ్రామ పంచాయతీలు ఉండగా, ఫిబ్రవరి నెల నుంచి ప్రత్యక్ష అధికారుల పాలన సాగుతోంది. పంచాయతీల కనీస అవసరాలను తీర్చే బాధ్యత కార్యదర్శులపై పడటంతో నిధుల కొరతతో ఒక్కో కార్యదర్శి రూ.లక్షల్లో అప్పులు చేసి ఖర్చు పెట్టారు. ఈ మధ్యనే పంచాయతీ కార్యదర్శుల బదిలీలు జరగడంతో ఖర్చుపెట్టిన డబ్బులను ఎలా రాబట్టుకోవాలో తెలియని దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పండుగల సందర్భంగా గ్రామాలలో వీధి దీపాలకు, ఇతర ఖర్చులకు కార్యదర్శుల్లో లక్షల్లో ఖర్చు చేశారు. దీంతో చేసిన అప్పును వారికి వచ్చే జీతం నుంచి కట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మూడు ఖాతాలు ఖాళీ...** ప్రతి గ్రామ పంచాయతీలో మూడు రకాల ఖాతాలు ఉంటాయి. ఇందులో ఒకటి ఆస్తి పన్ను జమా చేసేందుకు ఉపయోగించే ఖాతా అయితే మరోటి ఎస్ఎఫ్‌సి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే నిధులు, గ్రాంట్‌కు ఉపయోగించే ఖాతా. ఈ రెండు ఖాతాల్లో జమా అయ్యే నిధులను ట్రెజరీ ద్వారా గ్రామ పంచాయతీలు డ్రా చేసుకుంటాయి. ఇంకోటి 15వ ఆర్థిక సంఘం నిధులు జమా చేసేందుకు ఉపయోగిస్తారు. అయితే గ్రామాల్లో ఆస్తి పన్నుల వసూలు జరుగుతున్నా... ఖర్చు మాత్రం




నాలుగింతలు ఉండటంతో మొదటి ఖాతా ఎప్పుడూ ఖాళీగానే ఉంటుంది. రెండేళ్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిధులు మంజూరు చేయకపోవడంతో రెండో ఖాతాలో కూడా నిధులు లేవు. మూడవ ఖాతాలో కేంద్ర ప్రభుత్వం నేరుగా ప్రతి రెండు నెలలకోసారి నిధులు మంజూరు చేస్తుంది. కేంద్ర నిబంధనల ప్రకారం ఈ నిధులను ఖర్చు చేయాల్సి ఉంటుంది. కానీ 8 నెలల నుంచి నిధులు మంజూరు కాలేదు. ప్రత్యక్ష పాలన నుంచి పంచాయతీలో నిధుల కొరత ఉంది. జిపి నుంచి ప్రభుత్వం నిర్వహించే అన్ని కార్యక్రమాలకు డబ్బులు పంచాయతీ కార్యదర్శులు వెచ్చిస్తున్నారు. ఎలాంటి కార్యక్రమాలకైనా కార్యదర్శులు జేబులో నుంచి పెట్టుబడి పెడుతున్నారు. బ్యాంక్‌లో చెక్కులు కూడా పాస్ కావడం లేదు. ఇలా దాదాపు మేజర్, మైనర్ గ్రామ పంచాయతీలలో రూ.లక్షకు పైగా ఖర్చు పెడుతున్నామంటూ కార్యదర్శులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అనారోగ్యంతో ఉన్న వెంకటస్వామిని పరామర్శించిన భీమ్ ఆర్మీ చీఫ్ వాసాల శ్రీనివాస్ రావణ్

**శంకరపట్నం, ప్రభాతవార్త, 16 నవంబర్ :** మండలంలోని తాడికల్ గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు గత కొద్ది రోజుల నుండి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కొరిమి వెంకటస్వామిని శనివారం భీమ్ ఆర్మీచీఫ్ వాసాల శ్రీనివాస్ పరామర్శించి,తన యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం శాలువాతో సన్మానించిన బీసీ ఆజాది ఫెడరేషన్ అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే,భీమ్ ఆర్మీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ ఇంటలెక్చువల్ బుల్లెట్ సుజిత్ రావణ్,బీసీ సంక్షేమ సంఘం జాతీయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ నేత గార్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో జర్నలిస్టులకు హామీ ఇచ్చిన పథకాలను వెంటనే అమలు చేయాలని,అలాగే రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలను వెంటనే పంపిణీ చేయాలని,జర్నలిజాన్ని నమ్ముకొని నిరంతరం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఆపత్కాలంలో ప్రమాదం జరిగినప్పుడు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని,జర్నలిస్టుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున 50 లక్షల ఇన్సూరెన్స్ ప్రకటించాలని,వారి పిల్లల విద్యాభివృద్ధికి గురుకుల పాఠశాలలో ఉచిత ప్రవేశం కల్పించాలని, ప్రైవేట్ విద్యాసంస్థలల్లో ఫీజు రియంబర్స్మెంట్ కల్పించి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఏడున్నర లక్షల కోట్ల అప్పున్న తెలంగాణలో ఎలాంటి లోటు లేకుండా అభివృద్ధి, సంక్షేమం

- ప్రజా ఆమోదయోగ్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన
- వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక
- రాష్ట్ర బిసి, రవాణా శాఖల మంత్రి పొన్నం

వేములవాడ, ప్రభాతవార్త.

ఏడున్నర లక్షల కోట్ల అప్పుల్లో ఉన్న తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎలాంటి లోటు లేకుండా ప్రజలకు సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని రాష్ట్ర బిసి, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణగా ఏర్పడ్డ సమయంలో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏడున్నర లక్షల కోట్ల అప్పున్న రాష్ట్రంగా మారిందని అన్నారు. రాష్ట్రానికి మూడవ సారి జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను తిరస్కరించి మార్పును కోరుకుంటూ ప్రజా పాలనకు మొగ్గు చూపుతూ కాంగ్రెస్ అధికారంలోకి తీసుకు వచ్చారని అన్నారు.



విజయవంతంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏడాది పాలనను పూర్తి చేసుకోనుందని, ప్రజా ఆమోదయోగ్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని అన్నారు. ఏడున్నర లక్షల కోట్లు అప్పున్నప్పటికీ ఎలాంటి ప్రభుత్వ ఆస్తులు అమ్ముకుండా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామని, గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తేదీన వేతనాలు చెల్లించడం జరుగుతుందని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ నుంచి రాష్ట్రంలోని 70 నుంచి 80శాతం మంది ప్రజలకు అందిస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, అంతేగాకుండా 5 నుంచి 10లక్షల ఆరోగ్య శ్రీ పరిమితిని పెంచామని తెలిపారు. చారిత్రాత్మకంగా రైతులకు రెండు లక్షల రుణ మాఫీ కూడా చేయడం జరిగిందని తెలిపారు. రెండున్నర లక్షలకు పైగా రుణం తీసుకున్న రైతులకు కూడా రెండు లక్షల రుణ మాఫీ చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలులో కూడా ఎలాంటి ఆలస్యం లేకుండా కొనుగోళ్లు మద్దతు ధరపై చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేగాకుండా సన్న వడ్లకు 500 బోనస్ చెల్లిస్తున్నామని, వీలైనంత మేర రైతులు సన్న వడ్లను పండించేందుకు మొగ్గు చూపాలని, అదేవిధంగా వాణిజ్య పంటలను కూడా వేయాలని కోరారు. గురుకుల విద్యార్థులకు కూడా 40శాతం మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో అణిచివేత, నియంతృత్వ పోకడలకు తావు లేదని, ప్రజల అభీష్టం మేరకు పాలన సాగుతుందని తెలిపారు. భవిష్యత్ ప్రయోజనార్థమే కుటుంబ సర్వే చేపట్టడం జరుగుతుందని, దీనిపై దుష్ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని అన్నారు. సర్వేకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ నెల 20న వేములవాడకు సిఎం రేవంత్ రెడ్డి రానున్నారని, వేములవాడ ఆలయ అభివృద్ధిపై యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఇక్కడ సందర్శించనున్నారని తెలిపారు. ఆ రోజు సభ కూడా నిర్వహించడం జరుగుతుందని, అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# గ్రూప్ 3 పరీక్షకు పటిష్టమైన బందోబస్తు

- గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్

పెద్దపల్లి జిల్లా బ్యూరో

(గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

గ్రూప్ 3 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ తెలిపారు. గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో గ్రూప్ 3 పరీక్షకు సంబంధించి మొత్తం 7 సెంటర్లు ఉన్నాయని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ సెక్షన్ (144 సెక్షన్) అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరగదని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు, ఎలక్ట్రానిక్ వాచ్లకు అనుమతి లేదని తెలిపారు. పరీక్ష రోజున అభ్యర్థులు ఉదయం 8.30గంటల నుంచి ఉదయం సెషన్‌కు, మధ్యాహ్నం 1.30 నుంచి మధ్యాహ్నం సెషన్‌కు పరీక్ష కేంద్రంలోకి ప్రవేశించడానికి అనుమతించబడుతారని తెలిపారు.




## మొండి బకాయిల వసూళ్లకు చర్యలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఏళ్ల నుంచి ఆస్తి పన్ను చెల్లించకుండా ఉన్న మొండి బకాయి దారుల నుంచి వసూళ్లు చేసేందుకు రామగుండం నగర పాలక సంస్థ చర్యలు చేపట్టనుంది. ఇప్పటికే బకాయి పడిన వారి జాబితా రూపొందించి కలెక్టర్‌కు సమర్పించడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం తహశీల్దార్ ఫారం 1, 2, 4 నోటీసులు జారీ చేశారు. దీంతో కొందరు స్పందించి రూ.24,69,529 రూపాయల చెల్లించారు. మరో 7గురు మొండి బకాయిదారులపై చర్యలు చేపట్టడానికి జాబితా రూపొందించారు. వీరి నుంచి వసూలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అంతేగాకుండా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు మొండి బకాయిదారుల ఆస్తులను జప్తు చేసి వేలం వేయడానికి అధికారులు సన్నద్ధమవుతున్నారు.

## పత్రికముద్రన కేంద్రాన్ని సందర్శించిన అల్ఫోర్స్ విద్యార్థులు

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

పత్రికల ద్వారా సమాజంలో అవగాహన పెరుగుతుందని, ప్రజలకు కావలసిన అవసరాలను సమకూర్చవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు.శనివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ టెక్నో స్కూల్ విద్యార్థులు జాతీయ పత్రిక దినోత్సవాని పురస్కరించుకొని పత్రిక ముద్రణ కేంద్రానికి బయలుదేరే ముందు విద్యార్థులతో ఆయన ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. జాతీయ పత్రిక దినోత్సవం పరిష్కరించుకొని విద్యార్థులు వివిధ పత్రిక రంగాలలో విధుల నిర్వహిస్తున్న పాత్రికేయ మిత్రులకు, సోదరులకు శుభాభినందనలు తెలియజేశారు.పత్రిక ముద్రణ కేంద్రంలో విద్యార్థులు వివిధ విభాగాల సందర్శించి పత్రిక ముద్రించే విధానాన్ని తెలుసుకున్నారు. పత్రిక ముద్రణకు తీసుకోవలసిన పలు జాగ్రత్తలను వారికి అక్కడి సిబ్బంది తెలిజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి నిందితుల అరెస్టు... రిమాండ్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామ శివారులో ఇద్దరి గంజాయి నిందితులను పట్టుకోని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి తెలిపారు. శనివారం వీణవంక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ తోట తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ రవి మాట్లాడుతూ... వీణవంక మండలం ఘన్ముకుల గ్రామానికి చెందిన బొంగోని పవన్ సాయి, నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బుర్ర శ్రీనాథ్ లు స్నేహితులు. వీరు మద్యంతో పాటు జల్సాలకు అలవాటు పడి, జల్సాలకు డబ్బులు దొరకక పోవడంతో సులువైన మార్గమైన గంజాయిని విక్రయించి ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశ్యంతో మహారాష్ట్రలోని బల్లార్ష నుండి ఒక కిలో 130 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసి చిన్న ప్యాకెట్లుగా చేసి శనివారం పవన్ సాయి, శ్రీనాథ్ లు మండలంలోని కోర్కల్ గ్రామంలో విక్రయించేందుకు రెడ్డిపల్లి నుండి పోతుండగా సమాచారం అందుకున్న మా పోలీస్ సిబ్బంది పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. వీరిని విచారించి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆయన వివరించారు. గంజాయి ద్వారా యువకుల జీవితాలు సర్వనాశనం అవుతున్నందున రాష్ట్ర ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టిసారించి నిర్మూలనకు కృషి చేస్తుందని తెలిపారు. వీరి ద్వారా గంజాయి వాడిన వారికి కుటుంబాలతో కౌన్సిల్ నిర్వహిస్తామని తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## సినీఫక్కీలో చోరీ

-బ్యాంక్ నుండి ఫాలో అవుతూ రూ.1లక్ష దొంగతనం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని గాంధీరోడ్‌లో ఒక స్కూటీలోంచి రూ. 1లక్షను సినీఫక్కీలో చోరి చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన కోడు వెంకటరమణ అనే వ్యక్తి పట్టణంలోని ఎస్‌బిఐ బా ్యంక్‌లో రూ. లక్ష డ్రా చేసుకొని అట్టి డబ్బులను తన స్కూటీలో పెట్టుకున్నాడు. ఇది గమనించిన ఇద్దరు గుర్తు తెలియని దొంగలు బైక్‌లో ఉన్న డబ్బులను ఎత్తుకెళ్లాలని వ్యూహం రచించారు. అనుకున్నదే తడవుగా ఆ వ్యక్తిని ఈ ఇద్దరు దొంగలు మరో ద్విచక్రవాహనంపై ఫాలో అయ్యారు. వెంకటరమణ గాంధీరోడ్‌లోని ఒక కిరాణ దుకాణం ముందు ద్విచక్రవాహనాన్ని పార్కు చేసి కిరాణంలోకి వెళ్లడంతో, దొంగలు ఆ స్కూటీ వద్దకు చేరుకొని డమ్మీ తాళంతో సీట్‌ను ఓపెన్ చేసి అందులో ఉన్న రూ. లక్షను ఎత్తుకెళ్లారు. కిరాణ షాపు నుండి బయటకు వచ్చిన వెంకటరమణ ద్విచక్రవాహన సీట్ ఓపెన్ చేసి ఉండడాన్ని చూసి డబ్బులు ఉన్నాయో అని చూడగా, రూ. లక్ష దొంగతనానికి గురైనట్లు గమనించిన లబోదిబోమని కేకలు పెట్టుకున్నాడు. వెంకటరమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, ఆ ప్రాంతంలో గల సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా విచారణ చేపడుతున్నారు.

## తప్పిన ప్రమాదం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పాత కలెక్టరేట్,ప్రస్తుత జడ్పి ఆఫీస్ సమీపంలో శనివారం రహదారిపై ప్రమాదం చోటుచేసుకుంది.లారీని ఓవర్ టెక్ చేయబోయి కారు సమీపంలోని డివైడర్‌ను ఢీ కొట్టింది.విషయం తెలుసుకున్న ట్రాఫిక్ పోలీసులు ఘటన చోటుకు చేరుకొని కారు రోడ్డుకు అడ్డుగా నిలిచిపోవడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడిందని గమనించి జగిత్యాల ట్రాఫిక్ ఎస్సై మల్లేశం ట్రాఫిక్ క్లియర్ చేశారు.బాధితుని ఫిర్యాదు మేరకు జగిత్యాల ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రోడ్డు ప్రమాదంలో మానాల యువకుడు మృతి


రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన చంద వంశీ (20) అనే యువకుడు హైదరాబాద్‌లోని సుల్తాన్ బజార్ పీఎస్ పరిధిలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మానాల గ్రామానికి చెందిన చంద వంశీ హోటల్ మేనేజ్మెంట్ పూర్తి చేసి హైదరాబాద్‌లోని ప్రైవేట్ హోటల్లో పని చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి సుల్తాన్ బజార్ పీఎస్ పరిధిలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచ క్రవాహనాలు ఢీకొట్టడంతో చంద వంశీ తీవ్ర గాయాలై మృతి చెందాడని తెలిపారు. చంద వంశీ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## అర్ధరాత్రి నగల షాపులో దొంగల బీభత్సం

మల్లాపూర్,ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగలు నగల షాపులలో బీభత్సం సృష్టించి వెండి నగలు ఎత్తుకెళ్లారు .మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బెజ్జారపు గంగాధర్ , తుమ్మనపల్లి శ్రీనివాస్ నగల షాపులలో తాళాలు పగలగొట్టి చొరబడి 34 తులాల వెండి మూడు జతల వెండి పట్ట గొలుసులు, రెండు జతల వెండి మెట్టెలు, ముద్ద వెండి, ఇతర వస్తువులు ఎత్తుకెళ్ళినారు. బెజ్జారపు గంగాధర్ యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది తెలిపారు,

## గుడిలో రామ, లక్ష్మణ, సీతా విగ్రహాలను దొంగలించిన దొంగలు

కమలాపూర్, ప్రభాత వార్త:

నవంబర్ 15న అర్ధరాత్రి కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నుండి రాముడు, లక్ష్మణుడు, సీతా విగ్రహాలను దొంగలు దొంగిలించారు. దొంగలించబడిన విగ్రహాలు సుమారు రూ. 40వేల విలువ చేసే పంచలోహంతో చేసిన ఐదు లోహా విగ్రమం. ఈ మేరకు శనిగరం గ్రామానికి చెందిన భీమిలి మోహన్ రావు తండ్రి రాజేశ్వర్ రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

# గ్రూప్-3 ఎగ్జామ్ సెంటర్‌ల పరిశీలించిన అడిషనల్ ఎస్పీ

కోరుట్ల, ప్రభాతవార్త :



గ్రూప్-3 ఎగ్జామ్ సెంటర్‌లను జగిత్యాల అడిషనల్ ఎస్పీ భీమ్‌రావు శనివారం పరిశీలించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల, పీఆర్బీయం కళాశాల, శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ఎస్ఎఫ్ఎస్ పాఠశాల, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత ్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సెంటర్‌లను పరిశీలించి, పలు సూచనలిచ్చారు. ఎగ్జామ్ సెంటర్‌ల వద్ద అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ గ్రూప్ ఎగ్జామ్స్ సెంటర్‌లలో మొత్తం 2112మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, ఈ ఎగ్జామ్‌కు వచ్చే అభ్యర్థులు స్మార్ట్ వ్యాచ్‌లు, ఎలక్ట్రికల్ డివైజ్స్, షూలపై నిషేదం ఉండగా, హాల్ టికెట్లపై ఫోటో, అడ్డైంటీ ప్రూఫ్స్‌తో ఉదయం 8.30నుండి 9 గంటల లోపు సెంటర్‌లకు చేరుకోవాలన్నారు. ఎఎస్పీ వెంట మెట్‌పల్లి డీఎస్పీ రాములు, సీఐ సురేష్‌బాబు, ఎస్సై శ్రీకాంత్‌లతో పాటూ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎఐటియుసి సివిల్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శిగా దాసరి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆర్జీ 1 సివిల్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శిగా దాసరి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం రాత్రి స్థానిక భాస్కర్ రావు భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయనను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిపార్ట్‌మెంట్ సలహాదారు బిట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సంకె అశోక్, సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్‌లు మాట్లాడారు. సమావేశంలో నాయకులు ఎస్.వెంకట రెడ్డి, బోగసతీష్‌బాబు, సిద్ధమల్ల రాజు, దొంత సాయన్న, సోహెల్, ఎం.చక్రపాణి, నాయిని శంకర్, ఆకునూరి శంకరయ్య, ఎవిఎస్ ప్రకాష్ తదితరులున్నారు.

## అక్షర, కెకె గ్రూప్స్ చైర్మన్ కోట కుమార్ జన్మదినం సందర్బంగా సేవా కార్యక్రమాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



అక్షర, కెకె గ్రూప్స్ చైర్మన్ కోట కుమార్ జన్మదినం సందర్భంగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఆధ్వర్యంలో శనివారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. రామగుండం తబితా ఆశ్రమంలో చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను చేపట్టారు. పిల్లలకు అల్పాహారం, పండ్లు, కొత్త బట్టలను పంపిణీ చేశారు. అదేవిధంగా డయాలసిస్ రోగులకు, నిరుపేదలకు ఐదుగురికి 25కిలోల చొప్పున బియ్యం అందజేశారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నిరాశ్రయులు, యాచకులకు అన్నప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులు గంగారపు ప్రసాద్, రేణికుంట్ల నరేంద్ర, శ్రీనివాస్, రాజు తదితరులున్నారు.

## పెండింగ్ యారన్ సబ్సిడీ కార్మికులకు వెంటనే అందించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:

సిరిసిల్లలో నేతన్నల ఆత్మహత్యలను ఆపాలి కార్మికులందరికీ నిరంతరం ఉపాధితో పాటుగా మెరుగైన వేతనాలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మూశం రమేష్ డిమాండ్ చేశారు. శనివారం రాష్ట్ర చేనేత జౌళి శాఖ వి సి ఎం డి శైలజ రామయ్యకు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. కార్మికులకు శాశ్వత ఉపాధి కల్పనలో భాగంగా చేపట్టిన వర్కర్ టూ ఓనర్ పథకాన్ని వెంటనే అమలు చేయాలి అన్నారు. త్రిఫ్ట్ మరమగ్గాల కార్మికుల పొదుపు పథకాన్ని ఇప్పటివరకు క్లియర్ చేసి మళ్లీ పున ప్రారంభించాలన్నారు.పవర్లూమ్ మరియు అనుబంధం ద్వారా కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు.కార్మికులకు నైపుణ్యం పెంచే విధంగా శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి మెరుగైన పారితోషకాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోడం రమణ నాయకులు పాల్గొన్నారు

## సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ సెంట్రల్ కమిటీ నియామకం

### - 135 మందితో కమిటీ ప్రకటన

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఐఎన్‌టియుసి అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ సెంట్రల్ కమిటీని ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవ రెడ్డి ప్రకటించారు. సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలకు గాను 135 మందితో సెంట్రల్ కమిటీని ఆయన నియమించారు. యూనియన్ అధ్యక్షులుగా డాక్టర్ జి.సంజీవ రెడ్డి, యూనియన్ సెక్రటరీ జనరల్‌గా జనక్ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జి.సత్యజీత్ రెడ్డిలు నియమితులయ్యారు. యూనియన్ నూతన కమిటీకి ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎల్లప్పుడూ కార్మికుల హక్కుల సాధన, యూనియన్ బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు.

### అతి చిన్న వయస్సులోనే యూనియన్ జనరల్ సెక్రటరీగా వికాస్ కుమార్ యాదవ్

సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్‌లో కీలకంగా వ్యవహరిస్తూ అతి చిన్న వయస్సులోనే యూనియన్ జనరల్ సెక్రటరీగా వికాస్ కుమార్ యాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను యూనియన్ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తన నియామకానికి సహకరించిన యూనియన్ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవ రెడ్డికి, యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్‌కు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌లకు వికాస్ కుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## డివిజన్ స్థాయి నేర సమీక్ష సమావేశం

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

కరీంనగర్ కమీషనరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం కరీంనగర్ రూరల్ డివిజన్ కి చెందిన పోలీసు అధికారులతో డివిజన్ స్థాయి నేర సమీక్షా సమావేశాన్ని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ల లో ఏర్పాటు చేయబడిన సీసీ కెమెరాలు పనిచేసేలా చూసుకోవాలన్నారు. వాహన తనిఖీల్లో పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ ని ఉపయోగించాలన్నారు. దీంతో పాత నేరస్థులు పట్టుకోవడానికి వీలుంటుందన్నారు. అన్ని వర్గాలకు చెందిన ప్రార్థనా మందిరాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా, అవి పని చేసేలా చూసుకోవాలన్నారు.చోరీలకు పాల్పడ్డ దొంగలను పట్టుకోవాలన్నారు. భౌతిక నేరాలు ఎక్కువగా నమోదయ్యే ప్రాంతాల్లో దృష్టి కేంద్రీకరించి వాటిని అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. మోసపూరిత నేరాలకు పాల్పడి నమోదైన కేసుల్లో గల నిందితులపై గౌరవ కోర్టుల్లో వెంట వెంటనే ఛార్జ్ షీట్లు దాఖలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకునే జాగ్రత్త చర్యల్లో భాగంగా ఆక్సిడెంట్ జోన్ ,బ్లాక్ స్పాట్ లను గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే రూరల్ డివిజన్ నందు గుర్తించిన ఆక్సిడెంట్ జోన్, బ్లాక్ స్పాట్ ల వివరాలు తెలుసుకున్నారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో సిబ్బందిని కేటాయించాలన్నారు. డివిజన్ స్థాయిలో నమోదైన ఎస్.సి, ఎస్.టి. కేసులు, పోక్సో కేసులపై సమీక్షించారు. అక్రమ ఇసుక రవాణా , పి.డి.ఎస్. బియ్యం రవాణా , పేకాట వంటి వాటిని నివారించుటకు ఉక్కుపాదం మోపాలన్నారు. చాలా కాలం నుండి పెండింగ్ లో వున్న కేసుల వివరాలు వాటికి గల కారణాలు తెలుసుకుని వాటిని పూర్తి చేయాలన్నారు. పెండింగ్ లో గల నాన్ బైలబుల్ వారెంట్స్ ని అమలు చేయాలన్నారు. రౌడీ షీటర్లు , హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ఈ సమావేశంలో ఏసీపీ లు శ్రీనివాస్, విజయ్ కుమార్, వెంకటరమణ, డివిజన్ కి చెందిన ఇన్ స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా శ్రీవేంకటేశ్వరస్వామి జాతర

### -ఆకట్టుకున్న రథోత్సవం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్స వాల్లో భాగంగా శనివారం జాతర మహోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం, విశేష అలంకరణ, నిత్యహోమం చేపట్టారు. మధ్యాహ్న ం 3గంటలకు రథోత్స వం అంగరంగ వైభవంగా నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని రథాన్ని లాగారు. అనంతరం స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, ఈఓ విక్రమ్, అర్చకులు చక్రపాణి మాధవాచారి, వెంకటరమణ, నిర్వాహకులు కట కం రాజేశం, బర్కం గంగలక్ష్మీనర్స య్య, గుండ గోపాల్, నూతుపెల్లి మధు, తోట శారధలింగారెడ్డి, తోట నారాయణ, సత్యంరావు, గంగాధర్, విఠల్ రవీందర్‌రెడ్డి, సిబ్బంది నర్స య్య, రాజేందర్ గంగాధర్, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కృష్ణారావు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

మండలంలోని అయిలాపూర్, ధర్మారం గ్రామాల్లోని ప్రభుత్వ సన్నవడ్ల కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం సందర్శించారు. కేంద్రంలో రైతులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సన్న వడ్లకు ప్రభుత్వం మద్దతు ధరతో పాటూ రూ. 5వందలు బోనస్ చెల్లించి కొనుగోలు చేయడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పన్నాల అంజిరెడ్డి, డైరెక్టర్ బాపురెడ్డి, మండలాధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు సరోజన, నాయకులు నగునూరి గంగాధర్‌గౌడ్, సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కృష్ణారావు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

మండలంలోని అయిలాపూర్, ధర్మారం గ్రామాల్లోని ప్రభుత్వ సన్నవడ్ల కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం సందర్శించారు. కేంద్రంలో రైతులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సన్న వడ్లకు ప్రభుత్వం మద్దతు ధరతో పాటూ రూ. 5వందలు బోనస్ చెల్లించి కొనుగోలు చేయడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పన్నాల అంజిరెడ్డి, డైరెక్టర్ బాపురెడ్డి, మండలాధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ సభ్యురాలు సరోజన, నాయకులు నగునూరి గంగాధర్‌గౌడ్, సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీలో కరుడుగట్టిన కార్యకర్తలు ఉన్నారు

## నిజాంబాద్ పార్లమెంట్ కన్వీనర్ దేగాంయధాగౌడ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీలో కరుడుగట్టిన కార్యకర్తలు ఉన్నారని తెలంగాణలో పార్టీకి పూర్వ వైభవం వస్తుందని నిజాంబాద్ పార్లమెంట్ కన్వీనర్ దేగాం యధాగౌడ్.తెలుగుదేశం పార్టీ నిజాంబాద్ పార్లమెంట్ జగిత్యాల నియోజకవర్గం జగిత్యాల పట్టణ కేంద్రంలో శనివారం పార్లమెంట్ ఆడాక్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్లమెంట్ కన్వీనర్ దేగాం యాదగౌడ్ పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిం చడం జరిగింది.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గ్రామ గ్రామాన 2024-26 సభ్యత్వ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించి తెలుగుదేశం పార్టీని ఆదరించాలని జగిత్యాల నాయకులను దిశా నిర్దేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణలో పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ,పార్టీ మీద అభిమానంతో ఇప్పటికీ కరుడుగట్టిన కార్యకర్తల ముందుకు వచ్చి జెండా ఆవిష్కరణ చేసిన ఖానాపూర్ గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుకున్నారు.కార్యకర్తలకు అండగా గతంలో రెండు లక్షల ప్రమాద భీమా ఉండే దానిని ఇప్పుడు 5 లక్షలకు పెంచడం జరిగింది. కార్యకర్తలు మరణిస్తే ఖర్చులకు పదివేల రూపాయలు అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఎపి సిఎం చంద్రబాబు నాయకుడు సోదరుడు నారారామూర్తి నాయుడు అనారోగ్యంతో మృతి చెందగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అక్కినపల్లి కాశీనాథ్,బొల్లం సతీష్,మగ్గిడి గంగాధర్,వేముల నాగరాజు,జున్ను మల్లయ్య తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడల్లో,చదువుల్లో గెలుపు ఓటములు సహజం

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని కృషి చేయాలని క్రీడలలో చదువులో గెలుపు ఓటములు సహజమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ పురానిపేట్ ఉన్నత పాఠశాలలో శనివారం 13.5 లక్షలతో సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి కృషి చేస్తుంది.రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తుందని అన్నారు.మహిళా డిగ్రీ కళాశాలకి రూ.5 కోట్లతో నూతన భవనం,తరగతి గదులు మంజూరు చేశామని అన్నారు.అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని,బీర్‌పూర్ కెజిబివి ప్రారంభం విషయంలో ఆలస్యం అయ్యిందని,సైన్స్ ల్యాబ్ ఏర్పాటుతో విద్యార్థులు సాంకేతిక సైన్స్ పరిజ్ఞానానికి చాలా దోహపడుతాయని అన్నారు. దాతలు పూర్వ విద్యార్థులు సహకారంతో సైతం పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి,కమీషన్ చిరంజీవి,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,స్థానిక కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :




జగిత్యాల మండలం రూరల్ గ్రామం శంకులపల్లిలో శనివారం రోజున వరలక్ష్మి మహిళా సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్నవడ్లకు క్వింటాల్‌కు 500 బోనస్ ఇస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,స్థానిక కౌన్సిలర్లు,తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్ రోడ్డుపై బైఠాయించిన విద్యార్థినిలు

### -గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మమతను తొలగించాలి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే బిసి సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మమతను తొలగించాలని విద్యార్థినుల రోడ్డుపై బైఠాయించారు.ప్రిన్సిపల్ నిత్యం తమను వేధించే వారని తనకు అనుకూలంగా లేని విద్యార్థినిలను మానసికంగా ఆవేదనకు గురి చేసేవారని ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలలో సమస్యలపై దృష్టిపెట్టకుండా తమని వేధించడమే పనిగా పెట్టుకున్నారు అని ప్రిన్సిపల్‌ని తక్షణమే బదిలి చేయాలి అని తమకు న్యాయం చేయాలని కోరుతూ పాఠశాల ముందు విద్యార్థినిలు రోడ్డుపై బైఠాయించారు.

## విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమం

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం నరసింహులపల్లి,కందనకుంట, మంగేల,గ్రామాల్లో పొలంబాట కార్యక్రమానికి విద్యుత్ శాఖ సహాయక అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ లైన్మెన్ సతీష్ రైతులతో ముఖాముఖి అయ్యి వారికి కెపాసిటర్ వినియోగం వల్ల వచ్చు లాభాలు,విద్యుత్ ప్రమాదాల నివారణ గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలోసుశీన్, ప్రభాకర్,చంద్రయ్య,నరేంధర్,తిరుపతి,బాలయ్య,మల్లారెడ్డి,రాజన్న,వెంకటేష్,పెద్దమల్లయ్య,గ్రామాల్లో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



మాజీ మంత్రి జి.రాజేశంగౌడ్ సోదరుడు లక్ష్మణ్ మనుమడు మోహన్‌గౌడ్ వధువు ఉత:ఖం శంకర్‌గౌడ్ మాజీ సర్పంచ్ భీమారం కుమార్తె పెళ్లి మేడిపల్లిలోని పిఎస్‌ఆర్ గార్డెన్స్‌లో జరిగింది.ఈ వేడుకకు శాసనమండలి సభ్యులు జీవన్‌రెడ్డి జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్‌కుమార్ ఆది శ్రీనివాస్,చెల్మెడ లక్ష్మినరసింహరావు,వేములవాడ బిఆర్‌ఎస్ ఇంచార్జీ సర్పంచ్ తదితరులు నూతన వధూవరులను కొత్త జంటను ఆశీస్సులు,శుభాకాంక్షలు తెలిపారు.

## లక్ష్మీపూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మమత సస్పెండ్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :




జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే బిసి సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మమతను ఉన్నత అధికారులు ఆమెపై వరుసగా వస్తున్న ఆరోపణల దృశ్య విధుల నుండి తాత్కాలికంగా తొలగించడం జరిగింది.

## ఎమ్మెల్యేను కలిసిన నూతనంగా నియామకమైన ఆర్ అండ్ బి ఏఈలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల నియోజకవర్గ ఆర్ అండ్ బి సారంగాపూర్ ఏఈగా రాజేందర్,రాయికల్ ఎఈగా సంజయ్ నూతనంగా నియామకమయి ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.

## బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

కరీంనగర్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ లో శనివారం బాలల దినోత్సవాన్ని నిర్వహించారు.. విద్యార్థులు అబ్యాన్ తాలిబ్, కియానా అగర్వాల్ చేసిన వెచ్చని స్వాగత ప్రసంగంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. విశిష్ట అతిథి అయన డా. మమతారెడ్డిని పాఠశాల వారు ప్రత్యేక సత్కార కార్యక్రమంతో సత్కరించారు. యువ విద్యార్థులు

## నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామానికి చెందిన నారపాక ఆశయ్య కూతురు స్నేహ నిరుపేద యువతి వివాహం నిశ్చయం కాగా వారి కుటుంబ పరిస్థితి కష్టాల్లో ఉన్న దీన పరిస్థితి వివాహానికి ఇబ్బందులు పడుతున దీనస్థితి గురించి స్థానిక ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు తాళ్ల ధర్మారం నాయకులు మాజీ ఎంపిటిసి నారపాక రమేష్,మాజీ సర్పంచ్ మహిపాల్‌రెడ్డి తెలియపరచగా తక్షణం స్పందించి యువతి వివాహానికి గాను 10 వేలు ఆర్థికసాయంగా యువతి కుటుంబానికి స్థానిక నాయకులు కుల పెద్దల చేతుల మీదుగా అందజేశారు.యువతి వివాహానికి వివాహ ఖర్చుల నిమిత్తం సహాయం అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# కాంగ్రెస్ నాయకుడు ప్రవీణ్‌పై ఎందుకీ వివక్ష

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

మెట్టుపల్లి మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎన్నికలో కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ కు వివక్ష జరిగిందని అంబేద్కర్ సంఘం ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు బట్టు శేఖర్ ఆరోపించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతు.. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో చురుకుగాఉంటూ గత పదిసంవత్స రాలలో తమ పార్టీనాయకులు అందుబాటులోలేకున్నా



పార్టీని ముందుండి నడిపి అప్పటి ప్రభుత్వంపై నిర్విరామ పోరాటంచేశాడని, ఆపోరాటంలో భాగంగా ఎన్నో కేసులు అతనిపై పెట్టిన భయపడకుండా పార్టీని బ్రతికించాడని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అది . కారంలోకి వచ్చిన తర్వాత ముందునుండి పార్టీకోసం కష్టపడి పోరాడిన ప్రవీణ్ లాంటి నాయకుని దూరంపెట్టి అగ్రకుల సామాజిక వర్గానికి చెందిన వారికి వైస్ చైర్మన్ గా ఇవ్వడంలో మీ అంతర్యం ఏంటని కాంగ్రెస్ పార్టీ నాయకులని ప్రశ్నించారు. కోరుట్లలో చైర్మన్, ఇబ్రహీంపట్నంలో చైర్మన్, వైస్ చైర్మన్ మెట్పల్లిలో వైస్ చైర్మన్ ఇలా ప్రతి దగ్గర ఒకే కులానికి, రెడ్డి సామాజికవర్గానికి ప్రాతినిధ్యం ఇస్తున్నారని అసలు కాంగ్రెస్ పార్టీలో బీసీలు, ఎస్సీలు లేరా అని ప్రశ్నించారు. ఎస్సీ కులానికిచెందిన ప్రవీణ్ కు వైస్ చైర్మన్ గా అవకాశం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేసారు. ఒకవేళ ఇవ్వని ఎడల కోరుట్ల నియోజకవర్గ అంబేద్కర్ సంఘాల తరఫున అధికార పార్టీ నాయకులపై మరో ఉద్యమాన్ని లేవనెత్తుతామని హెచ్చరిక జారీ చేశారు.

---

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**అదనపు కలెక్టర్ బి. ఎస్. లత**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత అన్నారు. మెటుపల్లి వ్యవసాయ మార్కెట్ ,ఆరపేట,మండలం లోని చౌలమద్ది,బండలింగాపూర్,జగ్గసాగార్, ఆత్మనగర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ లత శనివారం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ధాన్యం తేమ శాతం సరైన విధంగా చూడాలని,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని, సహకారం అందించాలని ఆదేశించారు. అనంతరం మెటుపల్లి వ్యవసాయ మార్కెట్ లో



అదనపు కలెక్టర్ బి ఎస్ లత ,ఆర్డీవో శ్రీనివాస్ లకు మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పుష్పగుచ్ఛం అందచేసి స్వాగతం పలికారు.

---

# గ్రూప్ 3 పరీక్షకు పటిష్ట బందోబస్తు

- జిల్లా అదనపు ఎస్పీ శ్రీ భీమ్ రావు
- పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ ( 144 సెక్షన్) అమలు
- అభ్యర్థుల సందేహాలను నివృతం చేయడానికి మూడు హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు
- 220 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు

జగిత్యాల బ్యూరో, నప్రభాతవార్త :

జగిత్యాల జిల్లాలో ఆదివారం, సోమవారం నిర్వహించే గ్రూప్ 3 పరీక్షల సందర్భంగా పరీక్ష జరిగే కేంద్రాల్లో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో గల దేవిశ్రీ గార్డెన్లో నందు సిబ్బందికి చేయవలసిన విధులపై మార్గ నిర్దేశం పై ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య గ్రూప్ 3 పరీక్షను నిర్వహించబోతున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్య అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయడానికి జిల్లా కేంద్రంలో మూడు హెల్ప్ డెస్క్ లు కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, చిన్న కెనాల్ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరైనా అభ్యర్థులు సెంటర్ ల యొక్క వివరాలు, ఆలస్యమైన అభ్యర్థులను సెంటర్లకు చేర్చడానికి వీలుగా ప్రతి హెల్ప్ డెస్క్ దగ్గర రెండు వాహనాలు సిద్ధంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 34 కేంద్రాల నందు 10,656 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యాలా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఏర్పాటు చేసిన రూట్లలో సీఐ స్థాయి అధికారి ఇన్చార్జి గా ఉంటూ, ఎస్ఐ స్థాయి అధికారి ద్వారా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంల వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. మహిళ అభ్యర్థులకు ప్రత్యేకంగా మహిళా సిబ్బంది ద్వారా తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యల తలెత్తకుండా ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ద్వారా బందోబస్తు చర్యలను చేపడుతున్నట్లు తెలియజేశారు. ఎలాంటి అత్యవసరం సమయంలోనైనా అభ్యర్థులు డయల్ 100 ద్వారా పోలీసు యంత్రాంగం సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. పరీక్షా పత్రాల మరియు జవాబు పత్రాల తరలింపులో ప్రత్యేక పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి పకడ్బందీగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు సూచించబడిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయానికి ముందే చేరుకునేలా ఉండాలని, పరీక్షా కేంద్రంలో విధుల నిర్వర్తించే ప్రతి ఒక్క వ్యక్తి కచ్చితంగా గుర్తింపు కార్డులను కలిగి ఉండాలని లేని వారిని లోనికి అనుమతించడం జరిగినది తెలిపారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతము 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు గూమికూడి ఉండకూడదని తెలిపారు. పరీక్ష కేంద్రం 500 మీటర్ల దూరం వరకు ఎలాంటి జిరాక్స్ సెంటర్లు తెరిచి ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను సెల్ ఫోన్ లను, చేతి గడియారాలను, క్యాలిక్యులేటర్లను అనుమతించడం జరగదని అభ్యర్థులు గమనించి ముందు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ లు రవీంద్ర కుమార్, రఘు చందర్, రాములు, సి.ఐలు, ఎస్సైలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






---

మెట్‌పల్లి వార్త
ఇబ్రహీంపట్నం, మల్లాపూర్



## విద్యా బుద్ధులు నేర్పిన పాఠశాలకు విరాళం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెటుపల్లి పట్టణంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదివిన 1979 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్దులు నేర్పిన పాఠశాల పై మమకారం తో రూ.16 వేలు వెచ్చించి సౌండ్ సిస్టమ్‌ను శనివారం పాఠశాలకు విరాళంగా గా అందించారు. అలాగే ప్రస్తుత విద్యా సంవత్సరం నుండి ఏటా పదవ తరగతి లో 10 జీపీఏ ఉత్తీర్ణత సాధించిన ఉత్తమ విద్యార్థులకు రూ.1116 చొప్పున నగదు బహుమతి స్వంతంగా అందిస్తామని పూర్వ విద్యార్థులు కోట గంగాధర్, వంగరి మధు వేర్వేరుగా ప్రకటించారు. 45 సంవత్సరాల క్రితం తాము చదివిన తరగతి గదిలో కూర్చొని పూర్వ జ్ఞాపకాలను గుర్తు చేసుకొని అనుభూతి పొందారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఏడీఈ మనోహర్, అనిల్, గంగాధర్, హేమచంద్ర రజీయొద్దీన్, రమణ, భూపాల్, రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు చందర్, ఉపాధ్యాయులు తొగిటి శ్యామ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు మున్నూరు కాపుల సన్మానం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెటుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పడిన నాటి నుండి మొట్ట మొదటిసారిగా మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన కూన గోవర్ధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వడంతో మున్నూరు కాపు యువజన సంఘాలు శనివారం పట్టణంలో సమావేశమై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇందుకు సహకరించిన టిపిసిసి డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు ,మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న కూన గోవర్ధన్ లను నియోజకవర్గ మున్నూరు కాపు యువజన సంఘాల పక్షాన ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు యువజన సన్నఘ మెటుపల్లి అధ్యక్షులు ఓజ్జల శ్రీనివాస్ ,జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్, గోల్కొండ పవన్, మార్గం నరేష్ ,తోట లక్ష్మారెడ్డి, భాస్కర్ ,సుతారి రవి, సుతారి భూమారెడ్డి ,జెట్టి నరేంద్ర, జెట్టి రూపేష్ ,నోముల రమేష్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్, పోశెట్టి, ముత్యాల మధు , గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్‌ను కలిసిన హ్యూమన్ రైట్స్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్లా జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణను కాంగ్రెస్ లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ శనివారం జిల్లా గ్రంథాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ నాయిూమా నాసారి,జిల్లా చైర్మన్ ఇరుకుల్ల అశ్విన్ మరియు వైస్ చైర్మన్ కొండాపురం వెంకట్ రెడ్డి తో పాటు సీనియర్ న్యాయవాది ధర్మేందర్ కన్వీనర్స్ వివేక్ అనిల్ జాయింట్ కన్వీనర్ రాగుల కర్ణాకర్, అన్సర్ అలీ , కడగండ్ల తిరుపతి ,రాజురి రమేష్ జెట్టి శేఖర్ బొద్దుల రాజేష్ మరియు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కేటీఆర్ తుపాకి రాముడు మాటలు మానుకో

**-ఖమ్మంలో రైతులను గిరిజన మహిళలను అరెస్టు చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వం కాదా**

**-పౌర హక్కులను కాల రాసింది టిఆర్ఎస్ ప్రభుత్వం**

**- కాంగ్రెస్ ఇంచార్జి నాయకులు కేకే మహేందర్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త : కేటీఆర్ తుపాకి రాముడు మాటలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు కేకే మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల పరిపాలనలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఎన్నో అఘాయిత్యా లను పాల్పడిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యేగా ప్రాతిని ధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే నేరెళ్ల ఘటన దేశవ్యాప్తంగా స్పందించిన టిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం ఎలాంటి చర్యలకు పాల్పడకుండా బాధితులను అన్యాయం చేసిందని అన్నారు. పౌర హక్కుల సంఘాలు కుల సంఘాలు ఎన్నో సంఘాలు నేరెళ్ల ఘటనపై పోరాటం చేసిన బాధితులకు మాత్రం ఎలాంటి న్యాయం చేయలేదని అన్నారు. ఖమ్మంలో రైతులను అరెస్టు చేసి బేడీలు వేసి జైలుకు పంపించిన ఘనత మీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. గిరిజన మహిళలను అరెస్టు చేసిన ఘనత మీది కాదా అని అన్నారు. అధికారం కోల్పోయి మతిభ్రమించినట్లు కేటీఆర్ మాట్లాడడం జరుగుతుందన్నారు. ప్రతిపక్ష నాయకులు పౌర హక్కులను కాలరాసినప్పుడు మాట్లాడే హక్కును భారత రాజ్యాంగం కల్పించేదని అన్నారు. నేరెళ్ల ఘటన బాధిత కుటుంబాలను చిదిమేసిన దేశవ్యాప్తంగా కుదిపేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం హక్కులను కాలరాసిందన్నారు అధికారంలో ఉన్నప్పుడు కుట్రలు కుతంత్రాలు చేసినట్టు ప్రతిపక్షంలో కూడా పునరావతం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా పాలన క్షేత్రంలో సీఎం పరిపాలన పై బురద జల్లడానికి




దాడులకు కుట్ర చేస్తున్నారని అన్నారు. అధికార దాహం కోసం చిల్లర రాజకీయాలు మాను కోవాలని అన్నారు అరాచక నిరంకుశ అప్రజా స్వామిక విధానానికి అవలంబించింది గత టిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. అధికా రులపై పెద్ద పెద్ద రాళ్లు వేసి దాడి చేయడం సరికాదని అన్నారు. దళితులు గిరిజనుల వారి గురించి మాట్లాడే నైతిక హక్కులు లేదని అన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రభుత్వ ఉద్యోగులకు స్వేచ్ఛ పరిపాలన లేకుండా చేశారన్నారు. ఈ సమావేశంలో గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, గడ్డం నరసయ్య, సూర్య దేవరాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మంచినీళ్లు సమస్యను పరిష్కరించాలి

**డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసుల ధర్నా**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు డబుల్ బెడ్ రూమ్ మంచినీటి సమస్య ను పరిష్కరించాలని శనివారం రోజు కాలనీవాసులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత వారం రోజుల నుండి నీళ్లు రావడం లేదని అన్నారు. త్రాగనీటి కూడా ఇబ్బంది పడుతున్నామన్నారు. డబుల్ బెడ్ రూమ్ లోని సమస్య ను మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని కాలనీవాసులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నీటి సరఫరాను అందించాలని కోరారు. కాలనీలో విద్యుత్ సమస్య పారిశుధ్య సమస్య ఉందన్నారు. కాలనీలో వీధి దీపాలు లేకపో వడంతో రాత్రి సమయంలో ఇబ్బందులు పడటం జరుగుతుంది అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. పెద్దూరు



డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మౌలిక వసతులు, స్మశాన వాటిక ఏర్పాటు చేయాలన్నారు

# పాదయాత్రను విజయవంతం చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 19న భద్రాచలంలో మొదలుపెట్టి సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అడుగెడుతున్న మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పాదయాత్రను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక మండల కమిటీ అధ్యక్షులు గన్నె నాగరాజు పిలుపునిచ్చారు. శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మాల మహానాడు సంఘ నాయకులు సమావేశమయ్యారు. మాల జాతి సత్తా శక్తి సామర్థ్యాలను చూపించడానికి మండలంలోని ప్రతి ఇంటి నుంచి ఒక్కరు తరలి రావాలని పిలుపునిచ్చారు. పాదయాత్ర ముగింపు సభ డిసెంబర్ 1న తెలంగాణ రాష్ట్ర రాజధాని నడిబొడ్డున మాలల సింహా గర్జన బహిరంగ సభ తో ముగుస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో ఈ నెల 24న బహిరంగ సభ నిర్వహించాలని అనుకున్నప్పటికీ కొన్ని అనివార్య కారణాల మూలంగా రద్దయినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో జరిగే పాదయాత్రలో మాల మహానాడు సంఘ నాయకులు, మేధావులు, యువకులు, మాజీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . కార్యక్రమంలో జిల్లా బాధ్యులు మల్యాల రాజేశ్వర్, ఎడబోయిన రాజు, ఎగదండి స్వామి ,బండ రమేష్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు టేకుమల్ల బాలయ్య, దోసల ఉపేందర్ ,దోశల శంకర్, గదం ఆదిత్య, తోడేటి సుదర్శన్, టేకుమల రాజు, దోసల రాజనర్సు, బరిగేల బిక్షపతి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు సిద్ధంగా ఉండాలి

**- సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రతీ ఒక్కరూ సిద్ధంగా ఉండాలని, అందుకు తగ్గ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకతపై ముఖ్య అధికారులతో జిఎం బి.వెంకటయ్య సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓసిపి 3, వకీలుపల్లి గని ఉత్పత్తికి సంబంధించిన విషయాలపై, యంత్రాల పని తీరు, విడి భాగాలు, పని స్థలాలు తదితర విషయాలపై చర్చించారు. యంత్రాలను పూర్తి గంటలు వినియోగిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎస్ఓటుజిఎం ఎం.రాముడు, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, వికెపి ప్రాజెక్ట్ అధికారి ఎ.నెహ్రూ, ఏరియా ఇంజనీర్ నరసింహా రావు, ఓసిపి 3 ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, ఏరియా రక్షణాధికారి ఎస్.సంతోష్ కుమార్ తదితరులున్నారు.




# సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

**-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ**

తంగళ్ళపల్లి,నవంబర్ 16,ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ నెల 20వ తేదీ న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన ఖరారైన నేపథ్యంలో ప్రజలు కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తంగళ్ళపల్లి లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో టోని మాట్లాడుతూ ముఖ్యమంత్రి బహిరంగ సభ కు జన సమీకరణ,కార్యకర్తల తరలింపుకు ఏర్పాట్ల కోసం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. మండలంలోని ప్రతి బూత్ నుండి స్వచ్ఛందంగా సుమారు 100 మంది కార్యకర్తలు తరలిరావాలని పిలుపు నిచ్చారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం అభివృద్ధి,ఆరు గ్యారంటీ ల అమలును,గత ప్రభుత్వ దోపిడీని వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతి బూత్ లో పర్యటించి అధికంగా జనం తరలి వచ్చే విధంగా చూడాలని నాయకులకు,కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ అధ్యక్షులు,బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు మాదకద్రవ్యాల ప్రమాదాల పై అవగాహన

కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండలంలోని విశ్వభారతి ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యాసరచన, ప్రసంగం, వివిధ కార్యకలాపాల పోటీలు, అనంతరం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి రామ్ కిషన్ రాజు, సిఐ హరికృష్ణ లు హజరైన్నారు. ఈ సందర్భంగా సిఐ హరికృష్ణ మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వల్ల కలిగే ప్రమాదాల గురించి, మాదకద్రవ్యాల వాడకం వల్ల వచ్చే అనార్థాలు, శారీరక సమస్యలు, మానసిక సమస్యలు, సామాజిక సమస్యల గురించి వివరించారు. విద్యార్థులను మాదకద్రవ్యాల వాడకం నుండి దూరంగా ఉండాలని, తోటి వారిని కూడా అలా చేయమని కోరారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధుబాబు, ప్రధానోపాధ్యాయుడు రాజ్ కుమార్, ఉపాధ్యాయులు హరికృష్ణ, ప్రవీణ్, అరుణ రూప, రాజ్ కుమార్, ప్రవళిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా చట్టాలను సమర్ధవంతంగా అమలు చేయాలి

కమలాపూర్, ప్రభాత వార్త: మహిళా చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ సెక్రటరీ డాక్టర్ పల్లపు దామోదర్ అన్నారు. కమలాపూర్ మండలంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిళా సహాయ కమిటీల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.... మహిళల రక్షణకు, వారి సమస్యలను పరిష్కరించడానికి అనేక చట్టాలు ఉన్నాయని, వాటిని ఉపయోగించుకుంటే మహిళలకు హింసా రహిత సమాజం సాధ్యమని అన్నారు. మహిళలు తమ పరిస్థితిని తెలుసుకొని సహకారం అందించే వ్యవస్థలను ఆశ్రయించాలని అన్నారు. మహిళా చట్టాలు ఎన్ని ఉన్నప్పటికీ వాటి అమలు లో జాప్యం ఉండడం వలన ఇబ్బందులు వస్తున్నాయని, మహిళా చట్టాలు అమలు, సత్వర న్యాయం మహిళలకు ఒక రక్షణగా ఉపయోగపడతాయని అన్నారు. కమలాపూర్ ఎస్ఐ వీరభద్ర రావు మహిళలు సంక్షేమ సంఘం కోసం కృషి చేయాలని, సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సూచించారు. డా. శివ కుమార్, వైద్య అధికారి, ప్రీ కాన్సెప్షన్, ప్రీ నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ చట్టాన్ని అమలు చేయడం, మహిళల సమస్యలను పరిష్కరించడానికి కలిసి పనిచేయడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. లింగనిర్ధారణ నియంత్రణ చట్టం అమలుకు అందరూ పనిచేయాలని, సమస్యల పరిష్కారానికి చట్టాలు అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్, కానిపర్తి, గూడూరు, శనిగరం, వంగపల్లి, ఉప్పల్ గ్రామాలలోని మహిళా సహాయత కమిటీలు సంస్థ నుండి ఇందిరా, అక్తర్, శ్రీలత పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ చర్యలు

**34 కేంద్రాలలో 10 వేల 656 మంది అభ్యర్థులు**

**- పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు - 17న రెండు సెషన్స్,18న ఉదయం గ్రూప్-3 పరీక్షల నిర్వహణ**

**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లాలో ఈనెల 17,18 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్-3 పరీక్షలు సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు.ఈ మేరకు పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిండెంట్,రూట్ అధికారులు,ప్రాంతీయ కో ఆర్డినేటర్‌లకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు.గ్రూప్ 3 పరీక్ష ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా రీక్షను నిర్వహించాలని అన్నారు.పరీక్షల నిర్వహణలో ఎటువంటి సమాచారం.సహాయం కావాలన్నా వెంటనే ప్రాంతీయ కో ఆర్డినేటర్ల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లు,శాఖాధికారులు,రూట్ అధికారులు,రీజనల్ కోఆర్డినేటర్‌లతో సమన్వయంతో ఉండాలని తెలిపారు.పరీక్షా కేంద్రాలోని ప్రతి హాల్‌లో 24 మంది అభ్యర్థులకు సీటింగ్ అరేంజ్మెంట్,నిబంధనల మేరకు చేయాలని అన్నారు.కిటికీలు,కాంపౌండ్ వాల్‌ల వద్ద ఎటువంటి తప్పులు జరగకుండా భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.కిటికీల వద్ద,పరీక్షా హాళ్లలో ఉన్న చెత్త,స్టడీ మెటీరియల్ పోస్టర్లు పూర్తిస్థాయిలో తొలగించాలని అన్నారు.పరీక్షా కేంద్రానికి కేటాయించిన అభ్యర్థుల సంఖ్య మేరకు కావాల్సిన ఫ్రిస్కింగ్ సిబ్బందిని ఏర్పాటు చేసుకో వాలన్నారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి మాత్రమే లోపలికి అనుమతించాలని అన్నారు.మహిళా అభ్యర్థులను చెక్ చేసేందుకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. గది నెంబర్, త్రాగునీరు, టాయిలెట్లు,పరీక్షా హాల్స్ ఎక్కడ ఉన్నాయో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు.నవంబర్ 17 ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం 12.30 గంటల వరకు,మద్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటలకు అలాగే 18న ఉదయం 10 గంటల నుంచి మద్యాహ్నం 12.30 గంటల వరకు గ్రూప్-3 పరీక్షలు జరుగుతాయని తెలిపారు.అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.బయెమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదని,బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ,టాటూ వంటివి పెట్టుకోవద్దని అన్నారు.ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్‌పై సంతకం పెట్టాలని అన్నారు.ఓఎంఆర్ షీట్‌ను సరిగా చెక్ చేసుకోవాలని పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్లటకు వీలులేదని నిబంధనలు పాటిస్తూ సజావుగా పరీక్షల నిర్వహణకు సహకరించాలని అన్నారు.



# టిబి చాంపియన్స్‌కు శిక్షణ

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రోజు రోజుకు పెరుగుతున్న క్షయ వ్యాధి మరణాలను తగ్గించడానికి పలు కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. శనివారం కరీంనగర్ జిల్లా డియంఅండ్ హెచ్‌వో ఆధేశాల మేరకు క్షయ నివారణ, టిబి అలర్ట్ ఇండియా- ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్టు వారి సహాకారంతో హుజురాబాద్ మండల కేంద్రంలోని, చెల్పూర్ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మధుకర్ ఆధ్వర్యంలో హుజురాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో టిబి చాంపియన్స్ కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, డిప్యూటి డియంఅండ్‌హెచ్‌వో చందులు హజరై మాట్లాడుతూ క్షయ వ్యాధితో బాధపడేవారు తగు జాగ్రత్తలు వహించడం వల్ల ఇతరులకు వ్యాధి సంక్రమించకుడా ఉంటుందని వారు సూచించారు. ప్రభుత్వం క్షయ వ్యాధికి ఉచిత వైద్యం అందిస్తుందని లక్షనాలు ఉన్నవారు అశ్రద్ద వహించకూడదని, వెంటనే నిర్దారణ పరీక్షలు నిర్వహించుకోవాలని వారు సూచించారు. అందరు టిబి వ్యాదిపైన అవగాహన కల్గి ఉండాలని, మంచి ఆహారం (పౌష్టికాహారం) తీసుకోవాలని, వ్యాధి నివారణలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం



కొరకు హెల్త్ సబ్ సెంటర్ వారిగా పిహెచ్‌సి సిబ్బంది సహాకారంతో క్షయ వ్యాధితో పోరాడి గెలిచిన వారిని ఎంపిక చేసి వారికి క్షయ వ్యాధి నివారణపై శిక్షణ ఇచ్చారు. శిక్షణ అనంతరం వారిచే గ్రామాలలో టిబి వ్యాధి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, గ్రామంలో క్షయ వ్యాధితో బాధపడుతున్న వారిలో ధైర్యం నింపుతూ వారిని వ్యాధి నుండి విముక్తులను చేయడం జరుగుతుందన్నారు. ఈ కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ కార్యక్రమాల ద్వారా కరీంనగర్ జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా మార్చడమే ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం అని ప్రాజెక్ట్ కొ ఆర్డినేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ సెంటర్ డాక్టర్ జరీనా, హుజురాబాద్ టియు ఎస్‌టిఎస్ శ్రీనివాస్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ సమ్మయ్య, సత్యం, నిశాంత్‌లతో పాటు టిబి అలర్ట్ ఇండియా సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**బి.సత్య ప్రసాద్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కొడిమ్యాల మండలంలోని గంగారాం తాండ గ్రామంలో ప్యాక్స్ సెంటర్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్బంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది,ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు.అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్‌ను ఏ విధంగా ఉంది అని తనిఖీ చేశారు.సంబంధిత ఏఈవోను కేంద్రం ఏ విధంగా నడుస్తుంది అని తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తేమ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు దాన్యాన్ని మిల్లులకు తరలించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్,డిఆర్డీవో రఘువరుణ్, ఎమ్మార్వో, ఎంపిడివో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మంథనిలో ఆగని రేషన్‌బియ్యం అక్రమ రవాణ

**- క్వింటాళ్ల కొద్ది పిడిఎస్ బియ్యం పట్టుబడుతన్న మారని వ్యవస్థ**

**- అక్రమార్కులపై ఉక్కు పాదం మోపుతున్న పోలీసులు**



**మంథని - ప్రభాతవార్త:** పేదలకు చేరాల్సిన ప్రభుత్వ బియ్యం దళారుల చేతిలోకి వెల్లే విధంగా రేషన్ డీలర్లే కీలక పాత్ర పోషించటంతో ప్రభుత్వ ఉద్దేశాన్ని నీరు గారుస్తున్నారు. మంథని పట్టణంతో పాటు మండలంలోని రేషన్‌డీలర్లపైన సివిల్ సప్లై అధికారులు సరైన నిఘా పెట్టక పోవటంతో వారి ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారు. అనేక సార్లు క్వింటాళ్ల కొద్ది రేషన్‌బియ్యాన్ని పట్టుకున్ననువారి పద్దతి మారలేదు. తాజా మంథని పట్టణంలోని ధనలక్ష్మి రేషన్ డీలర్ 7 క్వింటాళ్ల దళారులకు విక్రయించగా వాటిని మంథని పోలీసులు పట్టుకున్నారు. గతంలో ఇదే దుకాణం నుండి రేషన్‌బియ్యం ఇతర ప్రాంతాలకు తరలించగా సివిల్‌సప్లై అధికారులు పట్టుకోని కేసు నమోదు చేశారు. పట్టణంలోని పలురేషన్ దుకాణాల నుండి దళారులకు యదేచ్చగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారు. మంథని ప్రాంతంలోని రేషన్‌దుకాణాల్లో నుండి పిడిఎస్ బియ్యాన్ని సేకరించి మహారాష్ట్రకు తరలించి దళారులు జేబులు నింపుకుంటున్నారు. మంథని ప్రాంతానికి చెందిన పలువురు అక్రమంగా రేషన్‌బియ్యం దందా చేస్తున్నారని ఇటీవల మంథని పోలీసులు పలువురిని తాహసీలార్ ముందు బైండవర్ చేసిన సంగతి తెలిసిందే. రేషన్‌బియ్యం అక్రమ దందా చేసేవారిని గుర్తించిన పోలీసులు వారిని బైండోర్ చేసినను మంథనిలో రేషన్ బియ య్యం అక్రమ రవాణా మాత్రం ఆగటం లేదు. పట్టణంలోని లైన్‌గడ్డ,శ్రీపాదకాలనీ. బిట్టుపల్లి, ధర్మారం, మంథని తదితర ప్రాంతాలను అక్రమార్కులు అడ్డాలుగా చేసుకుని రేషన్ దుకాణాల్లో నుండి ప్లాస్టిక్ సంచుల్లో రాత్రి సమయాల్లో అ క్రమంగా తరలిస్తున్నారు. రేషన్ దుకాణాలపైన సంబంధిత అధికారుల తనిఖీలు లేకపోవటంతో పాటు అక్రమ రవాణలో దొరికిన రేషన్ డీలర్లపైన ఏలాంటి అధికారులు ఏలాంటి చర్యలు తీసుకోకపోవటంతో డీలర్ల ఇష్టానుసారంగా బియ్యం దందా నడుస్తుంది. ఈనెల15న మంథని పట్టణలోని శ్రీపాదకాలనిలో పోలీసులు పక్కా సమాచారంతో తనిఖీలు చేయగా 40 ప్లాస్టిక్ సంచుల్లో పిడిఎస్‌బియ్యం అక్రమ రవాణాకు సిద్దంగా ఉంచుకున్న బొగె సర్వేష్ ఇంటి వద్ద స్వాదీనం చేసుకున్నారు. వీటిపైన విచారణ చేయగా పట్టణంలోని దనలక్ష్మి రేషన్ డీలర్ వద్ద తీసుకుని వచ్చినట్లు తేలింది. దీనిపైన పోలీసులు కేసు నమోదు చేశారు. అదేవిధంగా మండలంలో ఎవరైన పిడిఎస్ బియ్యాన్ని అక్రమ రవాణా చేసేవారి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని వారు కోరారు. ఇప్పటికైన రేషన్ దుకాణాల పైన తనిఖీ చేసేఅధికారులు సక్రమంగా విదులు నిర్వహించి అక్రమంగా రేషన్ బియ్యం తరలించకుండా చర్యలు తీసుకోవాలని తరలించే డీలర్లపైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అట్రాసిటి కేసులపై.. ఎసిపి శ్రీనివాస్‌జీ విచారణ



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్ పరిధిలో కులం పేరుతో దూషించారని, సంబంధిత పోలీస్ స్టేషన్‌ల పరిధిలో బాధ్యులు ఫిర్యాదు చేయడంతో ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసులు నమోదు చేసిన పోలీసులు డివిజన్ పరిధిలో ఒక్కొక్కటిగా విచారణ చేస్తున్నారు. అందులో భాగంగానే శనివారం హుజురాబాద్ సబ్ డివిజనల్ అధికారి (ఎసిపి) సిహెచ్ శ్రీనివాస్‌జీ, జమ్మికుంట సిఐ వరంగంటి రవి జమ్మికుంట పట్టణంలోని ఫిర్యాదు చేసిన వారి ఇంటి వద్దకు వెళ్లి బాధ్యులను, చుట్టుపక్కల వారిని సంఘటన జరిగినప్పుడు ప్రత్యేక్షంగా కళ్లతో చూసి, చెవులతో విన్న సాక్షులను ఎసిపి శ్రీనివాస్‌జీ క్షుణంగా విచారించారు. పట్టణంలోని పద్మశాలి వాడలో నివాసం ఉంటున్న ఈర్ల రజిత తన ఇంటి వద్ద నివాసం ఉంటున్న, మడిపెల్లి అనిల్ అనే వ్యక్తి కులం పేరుతో దూషించినట్లు అమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా, నగరం గ్రామంలో కవ్వంపల్లి లలిత అనే మహిళ తనను కులం పేరుతో దూషించిందని, అదే గ్రామానికి చెందిన పాశికంటి రాణి తిరుపతిలపై ఫిర్యాదు చేయడంతో ఎసిపి శ్రీనివాస్‌జీ నగురం గ్రామానికి వెళ్లి విచారణ జరిపారు. ఈ విచారణలో ఎస్సై ఆరోగ్యం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 20న వేములవాడక సిఎం రేవంత్

**- ఏర్పాట్లను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రభుత్వ విప్, కలెక్టర్**




**వేములవాడ, ప్రభాతవార్త:** 20న వేములవాడకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్నారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా వేములవాడలో పటిష్ట పోలీసు బందోబస్తు, ఏర్పాటు చేపడుతున్నారు. వేములవాడ గుడి చెరువు ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను రాష్ట్ర దేవాదాయ శాఖ, జౌలి శాఖ ప్రభుత్వ ప్రిన్సి పల్ సెక్రటరీ శైలజా రామయ ్యర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, టూరిజం శాఖ ఎండి.హనుమంతు, కలెక్టర్ సందీప్ కుమార్‌ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్‌లు పరిశీలించారు. హెలిపాడ్, సభ ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాలను సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న క్షేత్రం, రాజన్న సిరిసిల్ల జిలా్ల సమగ్ర అభివృద్దే ధ్యేయంగా సిఎం పర్యటన ఉండటనుందని అన్నారు. సిఎంతోపాటు మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు రానున్నారని తెలిపారు. సిఎం రాకతో నేతన్నల 30 ఏళ్ల కల నూలు డిపో ఏర్పాటు నెరవేరనుందని తెలిపారు. శృంగేరి పీఠం వారి ఆదేశాల మేరకు బ్రహ్మాణుత్స వములచే ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. భక్తులకు సులువుగా శ్రీఘ్రమైన దర్శనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ నెల 20న మధ్యాహ్నం 12గంటలకు రాజన్న ఆలయ గుడి చెరువు ప్రాంగణంలోసిఎం బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. సభకు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వారి వెంట దేవాదాయ శాఖ స్థపతి వల్లి నాయగం, ఈవో వినోద్ రెడ్డి, ఇతర అధికారులున్నారు.

## జులై నుంచి 36 మంది గుండె జబ్బులు గల చిన్నారుల గుర్తింపు

**- 26 మందికి చికిత్స పూర్తి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు గల చిన్నారులకు వైద్య చికిత్స అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం తెలిపారు. ఆర్‌బికెఎస్ ద్వారా జులై నుంచి జిల్లాలోని పాఠశాలలో నిర్వహించిన మెడికల్ క్యాంపుల ద్వారా 36 మంది గుండె జబ్బులు గల చిన్నారులను గుర్తించామని, హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రి ద్వారా ఇప్పటి వరకు 19 మంది చిన్నారులకు హార్ట్ సర్జరీ, 3 చిన్నారులకు మెడికల్ మెనేజ్మెంట్, 4 చిన్నారులకు రివ్యూ ద్వారా మొత్తం 26 మంది చిన్నారులకు వైద్య చికిత్స పూర్తి చేశామని తెలిపారు. అపోలో ఆసుపత్రిలో మరో నలుగురు చిన్నారులకు చికిత్స జరుగుతుందని, వారం రోజులలో ఇద్దరు చిన్నారులను అడ్మిట్ చేస్తామని, కార్డియాక్ క్యాంప్ కోసం ఒక చిన్నారిని కూడా త్వరలోనే అడ్మిట్ చేస్తారని, మిగతా ముగ్గురిని ఆపరేషన్ కొరకు ప్రోత్స హిస్తున్నామని తెలిపారు. వీటికి కృషి చేసిన జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ అన్నప్రసన్న కుమారి, ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ కిరణ్ కుమార్‌ను, ఆర్‌బిఎస్‌కె మొబైల్ హెల్త్ టీమ్స్‌ను కలెక్టర్ అభినందించారు.

# క్రీడాకారులకు అన్ని విధాలా అండగా ఉంటా

**జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వెలిచాల రాజేందర్ రావు**

**అంబేద్కర్ స్టేడియంలో కబడ్డీ కోచింగ్ పరిశీల**



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా కబడ్డీ జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ నంబర్ వన్ జట్టుగా పేరు తీసుకురావాలని కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వెలిచాల రాజేందర్ రావు అన్నారు. కబడ్డీ క్రీడాకారులకు తాను అన్ని విధాలా అండగా ఉంటానని స్పష్టం చేశారు. శనివారం కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో కబడ్డీ కోచింగ్ ను వెలిచాల రాజేందర్ రావు పరిశీలించారు. క్రీడాకారులతో మాట్లాడారు. సౌకర్యాల కల్పన, తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కబడ్డీ మ్యాట్, ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని క్రీడాకారులు రాజేందర్ రావు కోరారు. వాటిపై ఆయన సానుకూలంగా స్పందించారు. త్వరలోనే కబడ్డీ మ్యాట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఇండోర్ స్టేడియం గురించి మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్తానని రాజేందర్ రావ్ తెలిపారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలోనే కరీంనగర్ జిల్లా కబడ్డీ జట్టుకు క్రీడాకారులందరూ మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ కనబరుస్తూ రాష్ట్రంలోనే కరీంనగర్ జట్టుకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉండేలా కష్టపడాలన్నారు. ఇటీవల రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఖమ్మం లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో కరీంనగర్ జిల్లా జట్టు మూడోస్థానం సాధించడం పట్ల రాజేందర్ రావు క్రీడాకారులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో జనవరిలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో కరీంనగర్ జిల్లా జట్టు నంబర్ వన్ గా నిలిచేలా క్రీడాకారులంతా కృషి చేయాలని కోరారు. కబడ్డీ క్రీడాకారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. ఏ ఇబ్బంది ఉన్న తన దృష్టికి తీసుకురావాలని రాజేందర్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు అమిత్ కుమార్, ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్నేని సంపత్ రావు, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, సుధాకర్, కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్విన్ ట్రీ పాఠశాలలో చిన్నారుల జంతు ప్రదర్శ





**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ ఆర్విన్ ట్రీ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల జంతు ప్రదర్శన ఉత్సవం ఎంతో ఉత్సాహభరితంగా నిర్వహించారు.. నీటి జంతువులు, క్రూర జంతువులు, సాధు జంతువులు, పక్షులు, కీటకాల వేషాల్లో చిన్నారులు ఆర్విన్ ట్రీ మైదానంలో తిరుగుతూ అడవిలో తిరుగుతున్నట్లుగా అనుభూతి చెందారు. పాఠశాల ఆవరణ మొత్తం అడవిలాగా అలంకరించబడింది. చెట్లు, పూలు, జంతువుల బొమ్మలు, చిన్నారులు... అన్నీ కలిసి ఒక అందమైన అద్భుతమైన దృశ్యంగా గోచరించాయి. చిన్నారులు జంతువుల గురించి పాటలు పాడటం, జంతువుల లాగా అరుపులు అనుకరణ చేయడం ఇవన్నీ ఎంతో ఆకర్షించాయి. పాఠశాల చైర్మన్ రమణ రావు మాట్లాడుతూ... అడవుల్లో ఆహారం లేక జంతువులు మనం నివాసముంటున్నటువంటి ఊళ్ళల్లోకి వచ్చి ఆహారం కోసం వెతుకుతున్నాయని అలా చేయడం వల్ల అందరికీ నష్టం వాటిల్లుతుందన్నారు.. అడవుల్ని నరకవద్దని పర్యావరణాన్ని సంరక్షించాలని చెట్లని నాటాలని వివరించారు. ఈ జంతు ప్రదర్శన వల్ల చిన్నారుల్లో వివిధ రకాలైన జంతువుల గురించి పరిచయం చేస్తూ, వాటి నివాసం, ఆహారపు అలవాట్లు అన్నింటినీ గూర్చి అవగాహన కల్పించడం చాలా ఉపయోగకరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, వైస్ ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారమితలో మాతృమూర్తుల వినూత్న కార్యక్రమం




**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో చిన్నారుల యొక్క మాతృమూర్తులు స్వయంగా పాఠశాలకు వచ్చి కథలు చెప్పడం "మై మదర్స్ స్టోరీ టైమ్" అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శనివారం ఈ కార్యక్రమాన్ని పారమిత పాఠశాల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. చిన్నారులు మానసికంగా ఆరోగ్యంగా ఎదగాలనే ఆలోచనతో మాతృమూర్తులు తమ పిల్లలకు స్వయంగా కథలు చెప్పడం ద్వారా పిల్లలకు, తల్లులకు మధ్య ఉన్న ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు పెంచడానికి మంచి పునాది అన్నారు.. 18 నుండి ప్రతి రోజు ఉదయం చిన్నారుల తల్లులు స్వయంగా పాఠశాలకు వచ్చి చిన్నారులకు కథలు చెప్పి చిన్నారుల్లో నూతన ఉత్తేజాన్ని నింపడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు.. పిలల్లకు స్వయంగా కథలు చెప్పి వారిలో నూతన ఉత్తేజాన్ని నింపడం అనే ఆలోచన బాగుంది అంటూ తమ చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుని ఒకింత ఆనందాన్ని వ్యక్తం చేశారు. పిల్లలకు మన సంస్కృతి సాంప్రదాయాలు, కట్టుబాట్లు నేర్పించవలసిన భాధ్యత మన అందరి పైన ఉందని తెలియ జేస్తూ కార్యక్రమంలో పాలుపంచుకున్న మాతృ మూర్తులందరికి పారమిత పాఠశాల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాలల అధినేత డా: ఇనుగంటి ప్రసాద్రావు, డైరెక్టర్లు, రాకేష్, రశ్మిత, ప్రాచీ, అనుకర్ రావు, వినోదరావు, ప్రసాద్, హనుమంతరావు, టి. యస్వి.రమణ, ప్రధానోపాధ్యాయులు కవిత ప్రసాద్, బాలాజీ, ప్రశాంత్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ విద్యార్థి రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపి



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** చెస్ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని, మేధస్సును పెంపొందించే క్రీడగా అభివర్ణించడం జరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి.నరేందర్ రెడ్డి అన్నారు..శనివారం కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్ పాఠశాలకు చెందినటువంటి విద్యార్థి రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటుంటి ప్రత్యేక ఆభినందన సభకు ముఖ్య అథితిగా ఆయన హజరై మాట్లాడారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, దీంతో రోజు వారి కార్యక్రమాలను చాలా ఉత్సహంగా ఉత్తేజంగా నిర్వర్తించి విజయం సాధించగలుగుతామని వారు తెలిపారు. చెస్ క్రీడలో ఉన్న చిట్కాల ద్వారా సంచలనాత్మక ఫలితాలను నమోదు చేయడమే కాకుండా విద్యలో సునాయాసంగా అంశాలను నేర్చుకోగలుతారు అని చెప్పారు. పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులచే అత్యుత్తమ శిక్షణను ఇస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల రాష్ట్ర రాజధాని హైద్రాబాద్లో నిర్వహించినటువంటి ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థి కే. సుప్రీత్ (10వ తరగతి) అత్యుత్తమ ప్రదర్శన కనబరచడమే కాకుండా రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానంలో నిలిచి పతకం కైవసం చేసుకోవడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు.. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శనతో పాటు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా గొప్ప విషయం అని అభివర్ణిస్తూ జాతీయ స్థాయిలోనూ సంచలనాత్మక విజయాన్ని నమోదు చేసి తెలంగాణ రాష్ట్ర క్రీడకు వన్నె తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని శుభాభినందనలు తెలియజేశారు.






# కాంగ్రెస్ గూటికి బీఆర్ఎస్ నాయకులు

**తిమ్మాపూర్, ప్రభాతవార్త :** కరీంనగర్ కి చెందిన పలువురు బీఆర్ఎస్ మైనార్టీ విభాగం నాయకులు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్) లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మహ్మద్ మజీద్ అలీ, నాయకులు షేక్ గౌస్, ఎండీ హుస్సేన్, షకీల్, ఎండీ అయూబ్, ఇషాక్, షబ్బీర్, రహీం, కరీం. జునైద్, సలీం, ఖలీం, ఎండీ షాహబాజ్, ఫిరోజ్, అబ్దుల్ బారీ, అజ్మత్, ఆదిల్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పురమల్ల శ్రీనివాస్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు జాప ప్రశాంత్ రెడ్డి, మాచర్ల ఆంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టంగా చదివితేనే విద్యలో రాణింపు

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



**తిమ్మాపూర్, ప్రభాతవార్త :** విద్యార్థులు ఇష్టంగా చదివినప్పుడే చదువుల్లో రాణించగలుగుతారని మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మింగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. అంతే కాకుండా విద్యార్థులకు పాఠాలు కూడా బోధించారు. అనంతరం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థలనుద్దేశించి మాట్లాడుతూ ఇష్టంగా చదివే విద్యార్థులు మాత్రమే చదువుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. చదువుపై ప్రత్యేక శ్రద్ధ, ఆసక్తి కనబర్చాలన్నారు. చాలా మంది విద్యార్థులు గణితంపై ఆసక్తిని కనబర్చరని, అలాంటి వారిలో ఇష్టం పెంచేందుకే ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఎంతోమంది వివిధ రంగాల్లో ఉన్నతస్థానాల్లో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. తాను కూడా సర్కార్ బడిలోనే చదివానన్నారు. ఎమ్మెల్యే వెంట తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, పార్టీ నాయకులు టి. శ్రీనివాసరావు, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, కవ్వంపల్లి యువసేన జిల్లా అధ్యక్షుడు నోముల అనిల్ కుమార్, ఎస్.శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి పోలీసుల తనిఖీలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త** శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా కరీంనగర్ వన్ టౌన్ సీఐ బిల్ల కొటేశ్వర్ ఆధ్వర్యంలో శుక్రవారం అర్ధరాత్రి నగరంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు..కరీంనగర్ పట్టణంలోని బస్టాండ్ ఏరియా, ఇతర ప్రాంతాల్లో రోడ్ల పై నివసించే సుమారు 20 మంది యాచకులను గుర్తించి ఆశ్రమానికి తరలించారు. పలుచోట్ల వాహనదారులను ఆపి డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన పత్రాలను పరిశీలించారు. నిబంధనలు పాటించని వారికి జరిమానా విధించారు. అలాగే రాత్రి పుట బస్టాండ్ ఏరియా, గీతభవన్ , ఎన్టీఆర్ చౌరస్తా, తీగలవంతేన, కామన్ ఏరియా, శనివారం మార్కెట్ ఏరియాలో జులాయిగా తిరిగే వారిని పట్టుకొని 23 బైక్స్, 2 ఆటోలు, ఒక కార్ సీజ్ సీజ్ చేసినట్లు సిఐ తెలిపారు, ఈ కార్యక్రమం లో ఎస్ఐ లు రాజన్న, భాస్కర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# కెవికె ఆధ్వర్యంలో వరి రకాల ప్రదర్శనపై క్షేత్ర దినోత్సవం

*జమ్మికుంట నవంబర్ 16;జమ్మికుంట*

కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం రైతులకు కె.వి.కె. క్షేత్రంలో సాగు చేస్తున్న " అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఆర్ఆర్ఐ) కు సంబంధించిన 20 వరి రకాల పని తీరుపైన క్షేత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు క్షేత్రంలో సాగు చేస్తున్న 20 వరి రకాల పంటకాలం, లక్షణాల గురించి వివరించడం జరిగింది. తదుపరి పొలంలోకి దిగి వివిధ రకాల లక్షణాలు మొక్క ఎత్తు, పిలకల సంఖ్య, చీడ పీడలను తట్టుకునే శక్తి, ఒక గొలుసులో గల గింజల సంఖ్య వంటి లక్షణాలను ప్రయోగ పూర్వకంగా రికార్డ్ చేశారు. ఈ సమావేశంలో సేద్య విభాగ శాస్త్రవేత్త జె విజయ్, విస్తరణ విభాగ శాస్త్రవేత్త



డా. ఎల్. మహేష్, ఐఆర్ఆర్ఐ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి రాజేష్, రైతులు, అగ్రికల్చర్ అగ్రి డిప్లొమా విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# జమ్మికుంట మార్కెట్ వైస్ చైర్మన్, డైరెక్టర్లకు ఘన సన్మానం

*.జమ్మికుంట నవంబర్ 16;*

నూతనంగా నియమితులైన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డైరెక్టర్లను కాంగ్రెస్ పార్టీ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు జమ్మికుంట పట్టణంలో శాలువాతో ఘనంగా సన్మానం చేసి స్వీట్లు తినిపించారు. అనంతరం మార్కెట్ కమిటీ పాలకవర్గం కూడా రామారావును శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ రైతు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ పథకాలను రైతులకు అందేలా కృషి చేయాలని నూతన కమిటీకి ఆయన సూచించారు. రైతులకు వ్యాపారులకు హమాలీ కార్మికులకు వారధిలా పనిచేస్తూ వారి సంక్షేమమే లక్ష్యంగా పాలకవర్గం అందుబాటులో ఉండాలని అన్నారు. పార్టీ కష్ట కాలంలో వెన్నంటి ఉన్న కార్యకర్తలకు నాయకులకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుంది అనడానికి మార్కెట్ కమిటీ నియామకమే నిదర్శనమని అన్నారు. రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్



నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ నాయకత్వంలో మనమంతా పార్టీని ఇంకా ముందుకు తీసుకెళ్లాలని సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి డైరెక్టర్లు ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి ,సునీల్ ,సూర్య, శ్రీపతి రెడ్డి, రాజేశ్వర్ రావు, శ్రీనివాస్, ఎగ్గేటి సదానందం, రషీద్, శ్యాం కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సలీం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల పై ఏసిపి విచారణ..

*. జమ్మికుంట నవంబర్ 16;జమ్మికుంట*


పట్టణం, మండలంలోని నగురం గ్ర్రామలో కులం పేరుతో దూషించినట్లు బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా హుజరాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి శనివారం విచారణ చేపట్టారు. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి వాడలో నివాసం ఉంటున్న ఈర్ల రజిత ను తన ఇంటి పక్కన నివాసముంటున్న మడిపల్లి అనిల్ అనే వ్యక్తి కులం పేరుతో దూషించినట్లు ఫిర్యాదు చేయగా శనివారం ఏసిపి విచారణ చేపట్టారు. అలాగే మండలంలోని నగురం గ్రామంలో కవ్వంపల్లి లలిత అనే మహిళ తనను కులం పేరుతో దూషించిందని అదే గ్రామానికి చెందిన పాశికంటి రాణి తిరుపతి లపై ఫిర్యాదు చేయగా



శనివారం ఏసీపీ శ్రీనివాస్ జి గ్రామంలో విచారణ చేపట్టారు. ఆయన వెంట జమ్మికుంట ఎస్సై ఆరోగ్యం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అపరశబరిమలైలో.. ఘనంగా ప్రారంభమైన శ్రీ అయ్యప్ప స్వామి మండల పూజలు..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*



ఉత్తర తెలంగాణ ప్రాంతంలోనే అపరశబరిమలైగా పిలువబడే జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం ఘనంగా శ్రీ అయ్యప్పస్వామి మండల పూజ మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమాయయ్యాయి. జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయాన్ని నిర్మించి 26 సంవత్సరాలు పూర్తికావడంతో ఈ సారి ఆలయాన్ని సప్తవర్ణాలతో సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ గుడవర్తి శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో గురు స్వాములు ఆయన కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి, ఇమ్మడి భాస్కర్ గురుస్వామి, మామిడాల మనోహర్ గురుస్వామి, ఎల్లారెడ్డి గురుస్వామి, ఎనిమిండ్ల రాజేం ద్రప్రసాద్ గురుస్వామి, ప్రతాపరెడ్డి గురుస్వాముల ఆధ్వర్యంలో ఘనంగా మండల పూజలు ప్రారంభమయ్యాయి. ఉదయం 5గంటలకు ఆలయంలో సుప్రభాత



సేవ, దేవతమూర్తులకు విశేష అభిషేకంలు, అంకుర్పారణ, ద్వజరోహణం, కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ద్వజరోహణం గావించారు. ఆశేశంగా తరలివచ్చిన మాలలు ధరించిన అయ్యప్ప స్వాములు, దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొని మండపారాధన, ఆష్టోత్తర కలశపూజ, గణపతి, నవగ్రహ, జయదిహోమంలు, బలిహరణ, పుర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి మూల విగ్రహానికి నవవిధ అభిషేకంలు అష్టదశ, అష్టోత్తర, కలశ ఘటిభిషేకంలు, పూర్ణాహుతి, మంగళహారతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా ఆశీర్వచనంలు భక్తులకు అందజేసారు. ఆశేశంగా తరలివచ్చిన భక్తులకు ఆలయంలో మహాఅన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం మండల కాలం పాటు కొనసాగనున్నట్లు ఆలయ నిర్వాహకులు సిరిమల్లె జయేందర్ గురుస్వామి వెల్లడించారు. గురుస్వాములు మధుగురుస్వామి, అశోక్ గురుస్వామి, దామోదర్ గురుస్వామి, చిన్ని వెంకట్‌రెడ్డి గురుస్వామి, మురళి గురుస్వామి, మయూరి శ్రీనివాస్ గురుస్వామిలతో పాటు పలువురు బ్రాహ్మణులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## ....ఎక్సైజ్ ఎస్సై సౌమ్య..



*.జమ్మికుంటనవంబర్ 16;*

చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో కష్టపడి చదివి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని జమ్మికుంట ఎక్సైజ్ ఎస్సై సౌమ్య అన్నారు. జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎక్సైజ్ ఎస్సై సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలు వాడటం వల్ల పలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉన్నప్పుడే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయరవీందర్, డైరెక్టర్లు బండి ప్రభాకర్, శ్రీనివాస్, విజేందర్ రెడ్డి, చిరంజీవి, శివ కళాశాల ప్రిన్సిపల్ వంశీకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సాయికృష్ణ, సతీష్ అగ్నిమాపక సిబ్బంది, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో విజిలెన్స్ అధికారుల దాడులు.

*..జమ్మికుంట నవంబర్ 16;*

జమ్మికుంట పట్టణంలో వినియోగదారులు విద్యుత్ ను శౌర్యం చేస్తున్నారని పక్కా సమాచారంతో పట్టణంలో విద్యుత్ విజిలెన్స్ ఎఇ రాములు ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి పలువురి పై కేసులు నమోదు చేశారు. పట్టణంలోని దుర్గా కాలనీలో 14212 మీటర్ నెంబర్ గల యజమాని పై కేసు నమోదు చేశారు. బీసీ హాస్టల్ ఏరియాలో విద్యుత్ మీటర్ లేకుండా విద్యుత్ వినియోగించుకున్నటుండగా విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ ఏఈ రాములు తెలిపారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత.

*..జమ్మికుంట నవంబర్ 16;*

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను జమ్మికుంట పోలీసులు పట్టుకున్నారు. శనివారం అందాజా ఒంటిగంట ప్రాంతంలో జమ్మికుంట బ్లూ కోర్ట్ సిబ్బంది పెట్రోలింగ్ తిరుగుతుండగా జమ్మికుంట పట్టణంలోని కాకతీయ స్కూల్ వద్ద రెండు ఇసుక ట్రాక్టర్లలో ఇసుక రవాణా చేస్తుండగా బ్లూ కోర్ట్ సిబ్బంది వాటి యొక్క పేపర్లు చెక్ చేయగా పేపర్లు లేనందున విలాసాగర్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఓనర్ అంబాల రమేష్ , ట్రాక్టర్ డ్రైవర్ వేల్పుల అనిల్ కుమార్, ట్రాక్టర్ ఓనర్ కేశవేణి తిరుపతి ట్రాక్టర్ డ్రైవర్ సిరిసేటి అరవింద్ లపై ఇసుక ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ వరంగటి రవి తెలిపారు.

# మొక్కలను నాటారు సంరక్షణను మరిచారు

**-అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆశయానికి తూట్లు**
**-వన మహోత్సవంలో కోట్లల్లో ప్రభుత్వానికి నష్టం**

పెద్దపల్లి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని తీసుకొని మొక్కల పెంపకాన్ని పెద్ద ఎత్తున అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ భూములలో నాటే అందుకు కోట్ల రూపాయల నిధులను వెచ్చించి మొక్కలను నాటేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నప్పటికీ మొక్కలు నాటడం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున హంగులు ఆరుబాటలతో మంత్రులు, ఎమ్మెల్యేలను పిలిచి చేసినప్పటికీ అప్పటి వరకే నడుస్తోంది. అధికారుల నిర్లక్షయంతో ప్రభుత్వ ఆశయానికి పెద్ద ఎత్తున నష్టం జరుగుతుంది. ఇలా ప్రతి మండలంలో వన మహోత్సవంలో నాటిన మొక్కలను సంరక్షించడంలో పూర్తిగా విస్మరిస్తున్నారని తెలిసినప్పటికీ పర్యవేక్షణ లోపమే పట్టించుకునే నాధుడే కరువయ్యారు. మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యులు ఏమాత్రం పట్టించుకోకుండా కనీసం మొక్కలకు నీరు పోయకుండా నిర్లక్షయం చేయడంతో మొక్కలు ఎండిపోతున్నాయి . సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం లేకపోవడంతో నాటిన మొక్కలు ఎండిపోతున్నాయి. పెద్ద పల్లి ఐటిఐ గ్రౌండ్లో ఆగస్టులో నాటిన హరితహారం లోని మొక్కలకు రోజువారిగా నీళ్లు పోయకుండా వాటి సంరక్షణ తీసుకోకుండా గాలికి వదిలేయడం వలన చెట్లు ఎదగక ఎండిపోతూ గొర్లకు మేకలకు ఆవులకు ఆహారంగా మారాయి. మొక్కలను పెట్టేటప్పుడు చూపించే ఉత్సాహాన్ని వాటిని సంరక్షించడంలో విఫలమవుతున్నారు .ఇటువంటి కార్యక్రమాన్ని ఎంతో హంగుహార్భాటాలతో ప్రారంభించడం తీరా వాటిని సంరక్షించకుండా గాలికి వదిలేయడం పరిపాటిగా మారింది. ఇదే మొక్కలను గత సంవత్సర క్రితం కూడా ఇదే ఏరియాలో అనగా ఐటిఐ గ్రౌండ్లో మొక్కలు నాటడం గాలికి వదిలేయడం పరిపాటిగా మారిపోయిందని ఐటిఐ లో వాకింగ్ చేసే వాకర్స్ లు, ఇతరులు చూసి అవ్వక్కవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు చొరవ తీసుకొని మొక్కలకు ప్రతిరోజు నీరు పట్టే విధంగా చర్యలు తీసుకొని మొక్కలను కాపాడి పెరిగే విధంగా చూడాలని పెద్దపెల్లి జిల్లా వాకర్స్, ప్రజలు కోరుతున్నారు.

# కన్నుల పండుగగా జ్వాలా తోరణం

పెద్దపల్లి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని తీసుకొని మొక్కల పెంపకాన్ని పెద్ద ఎత్తున అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ భూములలో నాటే అందుకు కోట్ల రూపాయల నిధులను వెచ్చించి మొక్కలను నాటేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నప్పటికీ మొక్కలు నాటడం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున హంగులు ఆరుబాటలతో మంత్రులు, ఎమ్మెల్యేలను పిలిచి చేసినప్పటికీ అప్పటి వరకే నడుస్తోంది. అధికారుల నిర్లక్షయంతో ప్రభుత్వ ఆశయానికి పెద్ద ఎత్తున నష్టం జరుగుతుంది. ఇలా ప్రతి మండలంలో వన మహోత్సవంలో నాటిన మొక్కలను సంరక్షించడంలో పూర్తిగా విస్మరిస్తున్నారని తెలిసినప్పటికీ పర్యవేక్షణ లోపమే పట్టించుకునే నాధుడే కరువయ్యారు. మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యులు ఏమాత్రం పట్టించుకోకుండా కనీసం మొక్కలకు నీరు పోయకుండా నిర్లక్షయం చేయడంతో మొక్కలు ఎండిపోతున్నాయి . సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం లేకపోవడంతో నాటిన మొక్కలు ఎండిపోతున్నాయి. పెద్ద పల్లి ఐటిఐ గ్రౌండ్లో ఆగస్టులో నాటిన హరితహారం లోని మొక్కలకు రోజువారిగా నీళ్లు పోయకుండా వాటి సంరక్షణ తీసుకోకుండా గాలికి వదిలేయడం వలన చెట్లు ఎదగక ఎండిపోతూ గొర్లకు మేకలకు ఆవులకు ఆహారంగా మారాయి. మొక్కలను పెట్టేటప్పుడు చూపించే ఉత్సాహాన్ని వాటిని సంరక్షించడంలో విఫలమవుతున్నారు .ఇటువంటి కార్యక్రమాన్ని ఎంతో హంగుహార్భాటాలతో ప్రారంభించడం తీరా వాటిని సంరక్షించకుండా గాలికి వదిలేయడం పరిపాటిగా మారింది. ఇదే మొక్కలను గత సంవత్సర క్రితం కూడా ఇదే ఏరియాలో అనగా ఐటిఐ గ్రౌండ్లో మొక్కలు నాటడం గాలికి వదిలేయడం పరిపాటిగా మారిపోయిందని ఐటిఐ లో వాకింగ్ చేసే వాకర్స్ లు, ఇతరులు చూసి అవ్వక్కవుతున్నారు. ఇప్ప టికైనా సంబంధిత జిల్లా అధికారులు చొరవ తీసుకొని మొక్కలకు ప్రతిరోజు నీరు పట్టే విధంగా చర్యలు తీసుకొని మొక్కలను కాపాడి పెరిగే విధంగా చూడాలని పెద్దపెల్లి జిల్లా వాకర్స్, ప్రజలు కోరుతున్నారు.

## కలెక్టర్‌ను కలిసిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను సింగరేణి ఆర్జీ 2 జిఎంగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన బి.వెంకటయ్య శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, మొక్కను అందజేసి సన్మానించి, పరిచయం చేసుకున్నారు. సింగరేణి ఆర్జీ2 ఏరియాకు సంబంధించి ఉత్పత్తి, ఉత్పాదకత సాధనకు సంబంధించి భూసేకరణ తదితర విషయాలపై చర్చించారు. అదేవిధంగా నూతనంగా ఎస్ఓటూజిఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎం.రాముడు కూడా పరిచయం చేసుకున్నారు. వారి వెంట సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత ఉన్నారు.

## రామగుండం ఎమ్మెల్యేను కలిసిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను సింగరేణి ఆర్జీ 2 జిఎంగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన బి.వెంకటయ్య శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, మొక్కను అందజేసి సన్మానించి, పరిచయం చేసుకున్నారు. రామగుండం నియోజక వర్గంలో సింగరేణి నిర్వహిస్తున్న అభివృద్ధి పనులపై ఈ సందర్భంగా వారు చర్చించారు. అదేవిధంగా నూతనంగా ఎస్ఓటూజిఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎం.రాముడు కూడా పరిచయం చేసుకున్నారు.

## రిటైర్డు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 28న జరుగనున్న సింగరేణి స్ట్రక్చర్ సమావేశంలో రిటైర్డు కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి గుర్తింపు సంఘం ఎఐటియుసి పరిష్కరించేందుకు కృషి చేయాలని సింగరేణి రిటైర్డు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కోరారు. శనివారం హైదరాబాద్ ఘట్కేసర్ మండలం కొర్రెముల గ్రామం సుప్రభాత్ టౌన్‌షిప్‌లో అసోసియేషన్ నాయకులు దండం రాజు రాంచందర్ రావు అధ్యక్షతన యూనియన్ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రిటైర్డు కార్మికుల వైద్య సౌకర్యాలు, సిపిఆర్ఎంఎస్ 10లక్షలకు పెంచే విధంగా యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సర్క్యులర్ జారీ చేయించాలని కోరారు. డిసెంబర్ 23న సింగరేణి దినోత్సవం, అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించేందుకు తీర్మాణించారు. ఈ సమావేశంలో అసోసి యేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, కోశాధికారి విజయ బాబు, ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, బీరయ్య, పార్థ సారథి, వెంకట రాజిరెడ్డి, లక్ష్మినారాయణ తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రాలు

పెద్దపల్లిటౌన్ ప్రభాత వార్త:




బీసీ, ఎస్సీ, ఎస్టీలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19, 20 తేదీలలో ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లాలోని అన్ని మండలాల్లోని తాసిల్దార్ లకు వినతి పత్రాలను అందిస్తున్నట్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహారాజ్ అదేశాలమేరకు మీడియా సమావేశం నిర్వహించామని తెలంగాణ రాష్ట్రం లో బీసీ ఎస్సీ ఎస్టీ డి ఎఫ్ సి ఆర్ ఎం అభ్యున్నతి కై ధర్మ సమాజ్ పార్టీ ప్రభుత్వం ముందు 5 డిమాండ్ ఉంచబోతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో 90 ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ లకు ఉచిత విద్య, వైద్యం, భూమి,ఇల్లు,ఉపాధి అవకాశాలను కల్పించాలని , ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్దాం చేయబోతుందని .. ధర్మ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు అర్హులైన వారికి సాగునీటితో కూడిన ఎకరం భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో వేలాది మందితో రోడ్డుపైకి వచ్చి కార్యక్రమాలు కూడా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కనకం గణేష్ ఆవునూరి సతీష్, క్యాదసి రమేష్ , మాతంగి రేవంథ్, ఏదుల్ల ప్రవీణ్, శనిగారపు కృష్ణ, మండల నాయకులు దేవేందర్ , ప్రసాద్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## మతోన్మాద వ్యతిరేక సదస్సును జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.




ఈ నెల 21న గోదావరిఖనిలో జరుగనున్న మతోన్మాద వ్యతిరేక సదస్సును జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. గోదావరిఖనిలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో శనివారం వామపక్ష పార్టీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు తాండ్ర సదానందం, వై.యాకయ్య, కె.రాజన్న, జూపాక శ్రీనివాస్, గుండేటి మల్లేశంలు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ విధానాల పట్ల ప్రజలను చైతన్యం చేయడానికి, మతసామరస్యాన్ని కాపాడటమే లక్ష్యంగా రాష్ట్రంలోని మానస పార్టీలు ముందుకు సాగాలని, ప్రజా సమస్యలు, పౌర హక్కులు, లౌకిక ప్రజాస్వామ్యం, సామరస్యం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం, నిరంకుశ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా, మతోన్మాద, కులోన్మాదం, రాజకీయాకు తెలంగాణ స్థానం లేదని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు గౌతం గోవర్ధన్, చంద్రశేఖర్, వేల్పుల కుమారస్వామి, మహేశ్వరీ, ఐ.కృష్ణ, ఈ.నరేష్, తోకల రమేష్, గుమ్మడి వెంకన్న, ఎం.దుర్గయ్య, ఎడ్ల రవి కుమార్, వైకుంఠం తదితరులున్నారు.

చొప్పదండి వార్త




# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

మల్యాల/ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని శనివారం రాష్ట్ర బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులు పూర్ణకుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు, అనంతరం శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాద మండపం వద్ద మంత్రి ప్రభాకర్ ఎమ్మెల్యే సత్యలకు శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించి అర్చకులు సత్కరించారు, కార్యక్రమంలో ఆలయ ఏఈఓ అంజయ్య సూపరిండెంట్ రాజేందర్ రెడ్డి, హరిహరనాథ్, కాంగ్రెస్ నాయకులు ఆదిరెడ్డి ఆనంద్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ సతీష్ రెడ్డి తోపాటు కొడిమ్యాల మల్యాల మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు, ....కుల సమగ్ర సర్వేపై అపహాలొద్దు స్వామివారి దర్శనం అనంతరం మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కుల సమగ్ర సర్వే పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను నమ్మవద్దని మంత్రి కోరారు, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ద్వారా ప్రజా పాలన లో సమగ్ర అభివృద్ధి సాధించాలంటే సర్వే ద్వారా అన్ని రంగా లఅభివృద్ధికి దోహదపడుతుందని, సర్వపై అపోహలను ప్రజలు నమ్మవద్దని మంత్రి



విజ్ఞప్తి చేశారు, ....గిరి ప్రదక్షణ భక్తు లమెట్ల దారికి 2 లక్షల సాయం కొండగట్టు ఆలయ గిరి ప్రదక్షణ చేస్తున్న భక్తుల సౌకర్యం మెట్ల దారి అభివృద్ధికి మంత్రి ప్రభాకర్ తన సొంత ్. గా 2 లక్షలను అందజేస్తానని పేర్కొన్నారు, దారి వెంబడి విశ్రాంతి గదులు కూర్చోవడానికి వీలుగా ఏర్పాట్లను చేపట్టేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు, కొండగట్టు సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకించి కృషి చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు,

# రైతులకు అన్ని రకాల సేవలను అందిస్తున్న చొప్పదండి సహకార సంఘం

..సహకార సంఘం జిల్లా అధికారి రామానుజాచార్యులు



**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకు అన్ని రకాల సేవలను అందిస్తూ భారతదేశంలోనే అగ్రగామిగా నిలిచిందని సహకార సంఘం జిల్లా అధ్యక్షులు రామానుజా చార్యులు అన్నారు ఈ మేరకుసహకార వారోత్సవాలలో భాగంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండిలో సంఘ అధ్యక్షులు వెలమ మల్లారెడ్డి గారి అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రిటైర్డ్ జిల్లా సహకార అధికారి గుర్రం ఇంద్రసేనారెడ్డి , సంఘ ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్ పాల్గొన్నారు సంఘం దేశంలోనే మంచి గుర్తింపు పొందిందని దీనికి సహకరించిన పాలకవర్గం రైతులకు మరియు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సహకార సంఘంలో కేవలం అప్పులు ఇచ్చి వసూలు చేయడమే కాకుండా రైతులకు అన్ని రకాల సేవలు అందిస్తామని రైతులకు అవసరమైన నిత్యావసరాలు అనగా పప్పులు, పసుపు, మిర్చి తదితర సామానులు ప్యాక్ చేసి సంఘం నుండి అందించడం త్వరలోనే జరుగుతుందని దీనికి సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు, అలాగే ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రం అతి త్వరలో కేంద్ర మంత్రి బండి సంజయ్ గారితో ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు వారు మాట్లాడుతూ రైతులు సహకార సంఘం అంటే తమదిగా భావించి సంఘం అందించే అన్ని రకాల సేవలు పొందాలని అవసరమైన సేవల గురించి అడిగి పాలకవర్గానికి సూచించి తగు సేవలు అందుకోవాలని తెలిపారు. సంఘ సభ్యుల డిపాజిట్లు ఇతర బ్యాంకులలో కాకుండా సహకార సంఘం లోని పొదుపులు చేసుకోవాలని సూచించారు, ఇతర బ్యాంకుల కంటే సహకార సంఘంలో వడ్డీ ఎక్కువగా లభిస్తుందని తెలిపారు. రైతులు కేవలం వరి పంటనే కాకుండా పప్పు దినుసులు, మరియు ఇతర పంటల వైపు మొగ్గు చూపాలని ఆధునిక పద్ధతుల ద్వారా సాగుచేసి అధిక మొత్తంలో లాభాలు పొందాలని సూచించారు. కేవలం వ్యవసాయమే కాకుండా వ్యవసాయ అనుబంధమైనటువంటి పాడి, కోళ్ల పెంపకం కూరగాయల పంటల సాగు మరియు ఇతరత్రా వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలు రైతులు మారాలని అప్పుడే అధిక లాభాలు గడించడం జరుగుతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు గురువారం ఆనంద్ రెడ్డి, నాంపల్లి మల్లయ్య, లంబు రాజి రెడ్డి, సత్తు నరసయ్య మంగళారపు మల్లారెడ్డి, దుర్గం పద్మ ,బండారి కొమురయ్య, కళ్లెం లక్ష్మారెడ్డి ,కార్యదర్శి కళ్యాణ్ తిరుపతిరెడ్డి సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

# ఘనంగా ఇప్ప శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త

చొప్పదండి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను చొప్పదండి కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగావునంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలను అందించడంతోపాటు సమాజంలో ఎన్నో సామాజిక సేవలను అందించి తనకంటూ ప్రజలలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని పలువురు నేతలు ఆయన సేవలను కొనియాడారు విద్యార్థి దశ నుండే రాజకీయ లక్షణాలను పునికి పుచ్చుకొని కాంగ్రెస్ పార్టీలో విధేయతగా సేవలను అందిస్తూ ప్రజలకు ఆపద సమయంలో తానున్నానని భరోసా కల్పిస్తున్నాడని అన్నారు ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు తదనంతరం స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమాన్ని పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు నిజనపురం చందు, ఆధ్వర్యంలో నిర్వహించగాడీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, జిల్లా అధికార ప్రతినిధి పేరుమండ్ల గంగయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తురి



మహేష్,కౌన్సిలర్ కొట్టె అశోక్, పట్టణ మాజీ అధ్యక్షులు ముద్దం తిరుపతి, గుర్రం రమేష్, వొల్లాల కృష్ణహరి, ముద్దసానిరంగన్న, మునిగాల సుధాకర్, విద్యాసాగర్ రావు, మవురపు రాములు, కడరి శంకర్, మునిగాల రాజేందర్, మార్కెట్ డైరెక్టర్స్, మహిళ నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# రక్తంతో ఇప్ప శ్రీనివాస్ రెడ్డి చిత్రపటం చిత్రీకరణ

..అభిమానాన్ని చాటుకున్న బండారి రాజేష్ నేత



**చొప్పదండి ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తన రక్తంతో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాన్ని చిత్రీకరించి తనలోని అభిమానాన్ని చాటుకున్నారు ఈ మేరకు మండల పరిధిలోని కాట్నపల్లి అనుబంధ గ్రామం మల్లన్న పల్లి కి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బండారి రాజేష్ నేత తన రక్తంతో ఇప్ప శ్రీనివాసరెడ్డి చిత్రపటాన్ని తయారు చేయించి తనలో దాగివున్న అభిమానాన్ని ప్రేమను ఆప్యాయతను వెలిబుచ్చారు ఈ మేరకు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆ చిత్రాన్ని ఆయనకు అందజేశారు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక పాత్రను పోషిస్తూ సమాజంలో ఎన్నో సేవలను అందించారు ఆయనను స్ఫూర్తిగా తీసుకున్న బండారి రాజేష్ నేత ఆయనపై అభిమానాన్ని ఎంతో పెంచుకున్నారు ఆయన జన్మదినం సందర్భంగా తన రక్తంతో ఇప్ప శ్రీనివాసరెడ్డి చిత్రాన్ని తయారు చేయించి ఆయనకు మరిచిపోలేని గుర్తుగా అందజేసి ఒక ప్రత్యేకతను చాటుకున్నారు

# గ్రూప్ 3 పరీక్ష కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

మల్యాల/ప్రభాతవార్త



ఆదివారం రోజు జరిగే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 3 పరీక్షల నిర్వహణకు మల్యాల క్రాస్ రోడ్డు లోని ఎస్ ఎస్ వి పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు, అంతకుముందు స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ గౌతంరెడ్డి కూడా వచ్చి పాఠశాలలో పరీక్షల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ మల్యాల తహసిల్దార్ మునీందర్, గిర్దవార్ తిరుపతి, మండల పంచాయతీ అధికారి ప్రవీణ్ కార్యదర్శి పాల్గొన్నారు

# అనాధ ఆశ్రమంలో అన్నదానం

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వీర బ్రహ్మేంద్ర అనాధ వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇప్ప శ్రీనివాసరెడ్డి సమాజంలో ఎన్నో సామాజిక సేవలను అందించాలని ఆయన ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో కాట్నపల్లి, సాంబయపల్లి, మల్లన్నపల్లి, కోనేరుపల్లి గ్రామాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గన్ను సంతోష్ రెడ్డి, పెరుక శ్రీనివాస్, జాడి రాజు, కాసు వేణుగోపాల్ మరియు కాంగ్రెస్ నాయకులు బండారి ఆంజనేయులు, బండారి సంపత్, అశోక్ పాల్గొన్నారు

# పుస్తక పఠనంతో విజ్ఞానం పెరుగుతుంది

..సైనిక్ కళాశాల ప్రిన్సిపల్ కాళహస్తి



**చొప్పదండి ప్రభాతవార్త** విద్యార్థులు పుస్తక పఠనాన్ని పటిష్టే విజ్ఞానం మరింత పెరుగుతుందని రుక్మాపూర్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల సైనిక్ కళాశాల ప్రిన్సిపల్ కాళహస్తి డైరెక్టర్ కేశవ అన్నారు ఈ మేరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సైనిక్ స్కూల్లో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు ప్రతి విద్యార్థి పుస్తక పఠనంపై ఆసక్తిని పెంచుకుంటే భావితరాలలో విద్యను వివేకాన్ని విజ్ఞానాన్ని సంపాదించుకొని ఉన్నతులుగా ఎదుగుతారని విద్యార్థులకు సూచించారు చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో అని ఆ రోజుల్లోనే పెద్దలు సూచించారని విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ గ్రంథాలయ అధికారి సుధాకర్ రెడ్డి పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శనను వారు తిలకించారు

# విజ్ఞాన సందర్శనలతో విషయ పరిజ్ఞానం

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

విజ్ఞాన సందర్శనలతో విషయ పరిజ్ఞానం పెరుగుతుందని, కొత్త అంశాలను ఆలోచించడం, నేర్చుకోవడం పట్ల పిల్లల్లో ఆసక్తి పెరుగు తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి, విజ్ఞాన సందర్శనకు వెళ్లి పిల్లలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి హబ్, టి వర్క్స్‌లను సందర్శించిన పిల్లలతో వారి అనుభవాలను, నేర్చుకున్న నూతన విషయాలను అడిగి తెలుసుకున్నారు. విజ్ఞాన సందర్శన తమలో నూతన ఆవిష్కరణలు చేయాలనే కోరికను పెంచిందని విద్యార్థులు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజ్ఞాన సందర్శనల నిర్వహణకు ప్రణాళిక చేపడు తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు కె.సురేంద్ర ప్రసాద్,



టీచర్లు లక్ష్మణ్, మంజుల రవి, విద్యార్థులున్నారు.

## ఇతరులకు ఎలాంటి హానికరమైన మందులు విక్రయించవద్దు

**- కొనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి**

కొనరావుపేట, ప్రభాతవార్త.

రైతులు కాకుండా ఎలాంటి ధ్రువీకరణ కార్డులు లేని ఇతరులు ఎవరికీ ఎలాంటి పెస్టిసైడ్స్, హెర్బిసైడ్స్, హానికరమైనటువంటివి అమ్మకూడదని కొనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి సూచించారు. శనివారం కొనరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ దుకాణాల యాజమానులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ భూమిలేని రైతులకు, అనుమానాస్పద వ్యక్తులకు అనధికారికంగా ఎవరికీ పురుగుల మందులు విక్రయించవద్దని సూచించారు. గ్రామాల్లో క్రిమిసంహారక పురుగుల మందులు విక్రయించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పురుగుల మందు అనధికారికంగా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## చేప పిల్లల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య**

చందుర్తి, ప్రభాతవార్త.



గంగపుత్రులు, ముదిరాజ్‌లు ప్రభుత్వం సరఫరా చేస్తున్న చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల మత్స్య శాఖ అధికారిని సౌజన్య అన్నారు. చందుర్తి మండలంలోని జోగాపూర్, మర్రిగడ్డ, చందుర్తి తదితర గ్రామాల్లో మత్స్య కార్మికులకు శనివారం చేప పిల్లలను అందజేశారు. ఈ సందర్భంగా చేప పిల్లలను స్థానిక చెరువుల్లో వదిలారు. ఈ కార్యక్రమంలో కుమార్, సహాయ మత్స్య పర్యవేక్షణ అధికారి కిరణ్ కుమార్, రాజన్న సిరిసిల్ల మత్స్య శాఖ డైరెక్టర్ పిట్టల బాబు, మల్లేశం, కొలకాని నగేష్, మత్స్య కార్మికులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో జాతీయ పత్రిక దినోత్సవం

శంకరపట్నం ప్రభాతవార్త :



నవంబర్ 16 మండల కేంద్రంలో జాతీయ పత్రిక దినోత్సవం శనివారం టీపీసీసీ సభ్యులు మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ పాత్రికేయుల సమక్షంలో కేకు కోసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. నిష్పక్షపాతంగా కథనాలు రాసే పత్రికలు ఎల్లప్పుడూ వర్ధిల్లుతాయని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్యలో వారధిగా ఉంటూ పలు సమస్యలను వెలికి తీయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్,దుర్గపు తిరుపతి,మహమ్మద్ షారుక్, జనగాం రాజయ్య,భూమా ప్రవీణ్ మండల పాత్రికేయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చల్మెడ పరామర్శ

చందుర్తి, ప్రభాతవార్త.



అనారోగ్యంతో మృతి చెందిన చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన గరిడే మహేష్ కుటుంబాన్ని శనివారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహ రావు పరామర్శించారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ జలగం కిషన్ రావు, నాయకులు దప్పుల అశోక్, మ్యాకల పర్శ రాములు, పెగ్గర్ల రమేష్ రావు, వరికెల బాపు రావు, అమరబండ జలంధర్, వరికెల శ్యామ్ రావు, బూతాల రాకేష్, తిప్పారపు తిరుపతి, వట్టెంల శంకర్, అజ్మీర చంద్రు, అమర బండ వీరేశం ఉన్నారు.

## 20న ఓటర్లకు వేతనంతో కూడిన సెలవు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఈ నెల 20న మహారాష్ట్ర ఓటర్లుగా నమోదైన వారికి వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహారాష్ట్ర శాసన సభ ఎన్నికల సందర్భంగా 20న పోలింగ్ జరుగుతుందని, ఎన్నికల్లో ఓటరుగా నమోదయి ఉండి రాష్ట్ర పరిధిలోని పరిశ్రమలు, దుకాణాలలో పని చేస్తున్న సిబ్బంది, కార్మికులు, ఉద్యోగులకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని, మహారాష్ట్రలో ఓటు కలిగిన వారు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

## అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి జిఎం పర్సనల్ (ఐఆర్అండ్‌పిఎం) కవిత నాయుడు, జిఎం సివిల్ టి.సూర్యనారాయణ పర్సనల్, సివిల్ విభాగాల అధికారులతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కాంట్రాక్టర్ల ఉద్యోగుల జీతాల ఖాతాలు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కు మార్పిడి స్థితిని సమీక్షించేందుకు, కాంట్రాక్టర్ల ఉద్యోగుల గైర్హాజరు లేకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర సమస్యలపై తెలుసుకొని పరిష్కారాలు తెలిపారు. సమావేశంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్ ఏరియాలోని సమస్యలను తెలిపారు. సమావేశంలో ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వంశీధర్ తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## ఈ నెల 19, 20న సిపిఎం మహాసభలు

కొనరావుపేట, ప్రభాతవార్త.



ఈ నెల 19, 20న సిపిఎం మహాసభలను జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. శనివారం కొనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో సిపిఎం పార్టీ జిల్లా మూడో మహాసభల సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ జిల్లా 3వ మహాసభలను జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు, ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాసం సురేష్, ఎగదండి లక్ష్మణ్, ఎడవెల్లి శంకర్, ఎర్రవెల్లి రవి, ముసం దాస్, కాదాసు సుధాకర్, ఎర్రవెల్లి రాజు, ఎగదండి పూర్ణ, ఎర్రవెల్లి మహేష్, కాయితి కర్ణాకర్, మల్లేశం తదితరులున్నారు.

## అనధికారికంగా ఎవరికీ పురుగుల మందులు విక్రయించవద్దు

**- వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ బి.వీరప్రసాద్**

వేములవాడ, ప్రభాతవార్త.



అనధికారికంగా ఎవరికీ పురుగుల మందులు విక్రయించవద్దని వేములవాడ టౌన్ ఇన్‌స్పెక్టర్ బి.వీరప్రసాద్ సూచించారు. శనివారం వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పెస్టిసైడ్స్ సంబంధించిన దుకాణాల యాజమానులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ బి.వీరప్రసాద్ మాట్లాడుతూ ఎలాంటి ధ్రువీకరణ కార్డులు లేకుండా ఎవరికీ ఎలాంటి పెస్టిసైడ్స్, హెర్బిసైడ్స్, హానకరమైనటువంటివి అమ్మకూడదని తెలిపారు. గ్రామాల్లో క్రిమిసంహారక పురుగుల మందులు విక్రయించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యవసాయ భూములు లేని వారికి పురుగుల మందులు ఇవ్వవద్దని సూచించారు. ఎవరైనా అనధికారికంగా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఓసిపి 3 ఎస్ అండ్ డి పిట్ కమిటీ ఎన్నిక

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



టిబిజికెఎస్ ఓసిపి 3 ఎస్ అండ్ డి సమావేశం యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ చెరుకు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీలోని యూనియన్ కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా పిట్ కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా కొప్పుల శ్రీనాథ్, పిట్ సెక్రటరీగా దాసరి శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీగా గెల్లు సదయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీగా ఎ.ప్రవీణ్, సెక్షన్ ఇన్‌ఛార్జిలుగా ఎ.లింగారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.రాజమౌళి, తోట కొమురయ్య, కొత్తపల్లి రాజేశం, కందుల కుమార్, రవీందర్, బోయిని రాములు, వి.అశోక్, సలహాదారులుగా పి.ప్రభాకర్ రెడ్డి, వెన్నం సురేష్, బాలరాజు, ఎన్.రాకేష్ కుమార్, బంగారి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

# పేదల ప్రజలకు అండగా నిలుస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

- అనారోగ్య బాధితులకు మంత్రి భరోసా
- రూ.2.50లక్షల ఎల్‌ఓసి అందజేత
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

ముత్తారం, ప్రభాతవార్త.

పేదల ప్రజలకు అండగా రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అండగా నిలుస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సొల్లు సాత్విక్ అనారోగ్యంతో బాధ పడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా, వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వ వరంగా సహాయం అందించాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కలిసి విన్నవించగా, ప్రభుత్వం ద్వారా వెంటనే 2.50లక్షల రూపాయల విలువజేసే ఎల్ఓసిని మంజూరు చేయించారు. శనివారం హైదరా బాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాధితుని కుటుంబ సభ్యులకు మంత్రి వ్యక్తిగత సహాయకుడు ఎల్ఓసిని అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్‌బాబుకు సాత్విక్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మంథని నియోజక వర్గంలోని అనారోగ్య బాధితులకు సిఎంఆర్ఎఫ్ కింద చెక్కులు మంజూరు చేస్తూ మంత్రి శ్రీధర్‌బాబు భరోసా ఇస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తెలిపారు.



# తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**అదనపు కలెక్టర్ వేణు**

మంథని ప్రభాతవార్త :



మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు. శ నివారం అదనపు కలెక్టర్ డి.వేణు మంథని వ్యవసాయ మార్కెట్ యార్డు, మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని, 17 శాతం తేమ రాగానే వెంటనే కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## 010 పద్దులో వేతనాలు చెల్లించాలి

**- ప్లకార్డులతో ఉపాధ్యాయుల నిరసన**

ముత్తారం, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉపాధ్యాయులకు 010 పద్దులో వేతనాలు చెల్లించాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. 010 సాధన సమితి ఆధ్వర్యంలో ముత్తారం మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులు శనివారం భోజన విరామ సమయంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ 010 పద్దులో ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో 010 పద్దులో వేతనాలు సాధించే ఉపాధ్యాయ సంఘాలకు మాత్రమే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శాంతి, చైతన్య, అశోక్, సునీత, స్వర్ణలత, నిర్మల తదితరులున్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రానికి చెందిన వ్యాపార వేత్త కోలేటి శంకరయ్య, అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన అల్లంల ఐలయ్య యాదవ్ ఇటీవల మరణించగా, వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతుని గల కారణాలను అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, మాజీ వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, మాజీ సర్పంచ్ నూనె కుమార్, నాయకులు పప్పు చంద్రమౌళి, ఆకోజు రవీంద్ర చారి, నాంసాని సమ్మయ్య, రమేష్, సంపత్, తదితరులున్నారు.

## రైతు పండించిన పంటకు బోనస్ ఇవ్వడం పట్ల హర్షం

మంథని రూరల్ ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీ మేరకు. రైతు పండించిన పంటకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ చెల్లించడం పట్ల పెద్దపల్లి జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు భాగంగా రైతులకు ఇచ్చిన హామీ మేరకు పండించిన పంటకు క్వింటాల్కు 500 బోనస్ ఇస్తామని చెప్పి చెప్పిన మాట ప్రకారం బోనస్ చెల్లించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పి కొట్టారు. రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లించడంలో ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఒద్యారపు మోహన్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని, అలాగే రుద్రంగి గ్రామానికి చెందిన ననుగుల గోవర్ధన్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట సీనియర్ నాయకులు గంగం మహేష్, మాడిశెట్టి ఆనందం, మంచే రాజేశం, ఉప్పులూటి గణేష్, దయ్యాల నారాయణ, పెద్దులు, నాగుపల్లి రవిందర్, ఎండి బాబా, గెంటె ప్రశాంత్, రాగుట్ల నరేష్, కొండయ్య, శ్రీరాముల శంకర్, సింగారపు గంగాధర్, జలగం కిషన్ రావు, దప్పుల అశోక్, బర్కం పుట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలలో వేగవంతంగా సమగ్ర సర్వే

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలంలో అన్ని గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన సమగ్ర సర్వే వేగవంతం అయింది. ప్రభుత్వము కుల గణనా, ఆర్థిక, రాజకీయ ఇతర అంశాలపై సర్వే నిర్వహిస్తుంది. ఈ క్రమంలో రామగిరి మండలంలో 17 గ్రామాలలో సర్వేను 102 మంది ఏన్యుమారేటర్లు నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి వారి స్థితిగతులను అడిగి తెలుసుకుంటున్నారు. ఎంపీడీఓ బ్రద్రి శైలాజ రాణి, ఎంపీఓ దేవరకొండ ఉమేష్, ఏపీడీఎస్ సూపర వైజర్లు పల్లె అనిత, పర్కల శారదా, డిప్యూటీ తహసీల్దార్ రుద్రంబట్ల మానస, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఆర్.ఐ లు కే. మహేష్, రెవెళ్లి నిహారిక, ఐకేపీ ఏపీఎం గొట్టే స్వరూప రాణి, గ్రిడ్ ఏ.ఈ వాసవి, ఉపాధి ఈ.సీ రాసపల్లి లక్ష్మన్ లు ఆయా గ్రామాలలో సర్వే పనులను పరిశీలిస్తున్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకున్ని సన్మానించిన రేండ్ల దంపతులు

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం కల్వచర్ల గ్రామ నివాసులైన పందిల్ల శ్రీనివాస్ లక్ష్మి దంపతుల కుమారుడు పందిల్ల శ్రీధర్ ఇటీవల గ్రూప్ 4 పరీక్షలో ఉత్తమ ర్యాంకు పొంది జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం రోజున కల్వచర్ల గ్రామస్తులు రేండ్ల శారద కుమారస్వామి దంపతులు శ్రీధర్ ను వారి స్వగృహంలో కలిసి శాలువాతో సన్మానించి అతని అభినందిస్తూ చిరు కానుక అందజేశారు. ఈ సందర్భంగా రేండ్ల శారద కుమారస్వామి మాట్లాడుతూ సాధారణ కుటుంబానికి చెందిన శ్రీధర్ చిన్నప్పటి నుంచే ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని, ఆర్థికంగా ఎన్నో కష్టాలు అనుభవించుకుంటూ కూడా కష్టపడి చదివి ఈరోజు ప్రభుత్వ ఉద్యోగం సాధించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. చదువును కష్టపడి కాకుండా ఇష్టంతో చదివితే విజయాన్ని సాధించ వచ్చని, శ్రీధర్‌ను ఉదాహ రణగా తీసుకోవచ్చని అన్నారు. పందిళ్ళ శ్రీధర్ రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని కోరుతూ, శ్రీధర్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని కల్వచర్ల గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని గ్రామంలోని యువతకి సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాపెల్లి రాజయ్య, రాపెల్లి మొండయ్య, తోట గోపాల్, సెన్ల సత్యనారాయణ, రాపెల్లి సాయిరెడ్డి, ఉథరి మల్లమ్మ, వేగొలపు లక్ష్మి, నిమ్మది నరేష్, ఎనగందుల సదాశివం, మేర రాజమ్మ, కట్ట సత్యనారాయణ చారి, రాపెల్లి లింగయ్య, గొల్లపల్లి యూత్ అధ్యక్షుడు సూర్యం యాదవ్, బూడిద సంపత్, మరియు పాల్గొన్నారు



# నిరుపేద యువతుల వివాహానికి అన్నగా అండగా నిలుస్తున్న అజయ్

బీర్‌పూర్,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన శ్రీకృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఒగుల అజయ్ నిరుపేద కుటుంబాల యువతుల వివాహానికి ఆర్థిక సహాయాన్ని అందజేసి పెద్ద మనసు చాటుకున్నారు. ధర్మారం, జన్నారం గ్రామానికి చెందిన నిరుపేద యువతుల వివాహానికి ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానికులతో తెలుసుకున్న ఒగుల అజయ్ తక్షణం స్పందించి వారి కుటుంబాలకు 15 వేల రూపాయల చొప్పున రెండు కుటుంబాలకు కలిసి 30 వేల రూపాయలు ,(హాజీపూర్) కోరుట్ల అమ్మాయి వివాహానికి 10 వేల రూపాయలు మొత్తంగా 40 వేల రూపాయలు వివాహ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయంగా అందజేశారు. కష్ట సమయంలో వివాహ ఖర్చుల నిమిత్తం సహాయం అందజేసినందుకు గాను యువతుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఉచితంగా మధుమేహ వ్యాధి పరీక్షలు

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సంగివాడలో గల్ అపార్ట్మెంట్ ఆవరణలో శనివారం ఉదయం ఉచితంగా మధుమేహ వ్యాధి పరీక్షలు నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు సుమారు 130 మందికి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాపర్తి నర్సయ్య, అప్పాల రాజలింగం, లయన్స్ క్లబ్ బాధ్యులు డా. ఇందారపు రామకృష్ణ, జక్కు రవీందర్, సిరవతి రాజన్న, మామిడాల రవీందర్, సర్జారావు, వప్పుల శ్రీనివాస్, సాయిని సత్యనారాయణ, పైడి మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఏ.ఓ

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గొడిశెలపేట క్లస్టర్ పరిధిలోని గొడిశెలపేట, ముంజంపల్లి, మారేడుపల్లి, గ్రామాల్లో గల వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎండపల్లి మండల ఏ.ఓ కమల్ల మహేష్ సందర్శించారు. ఈ మూడు గ్రామాల రైతులకు వరిధాన్యం తూకానికి ముందు పాటించాల్సిన నాణ్యత ప్రమాణాలపై నిర్వహించ సమావేశంలో అవగాహన కల్పించారు. వరిధాన్యంలో తప్ప, తాలు, గడ్డి పోసలు లేకుండా సరైన నాణ్యత ప్రమాణాలతో, నిర్ణయిత తేమ శాతాన్ని పాటిస్తూ వరిధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు మాత్రమే వరిధాన్యం అమ్ముకోవాలని ఏఓ మహేష్ సూచించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సోనం సీడ్స్ పై జిల్లా కలెక్టర్‌కు రైతు ఫిర్యాదు

మానకొండూరు, ప్రభాతవార్త :
మానకొండూరు మండల పరిధిలోని ఈదుల గట్టపల్లి గ్రామ సరిహద్దులో గల సోనం సీడ్స్ కంపెనీ పై గ్రామానికి చెందిన దాసరి రాధాకృష్ణారెడ్డి అనే రైతు జిల్లా కలెక్టర్ పమేల సత్పతికి శనివారం ఫిర్యాదు చేపట్టారు. రైతు రాధాకృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఈదుల గట్టపెల్లి గ్రామ పరిధిలో సోనం సీడ్స్ కంపెనీ నుండి వెలబడుతున్న, దుమ్ము, పొగ, గాలి, కాలుష్య కారణంగా తన పంట పొలం పై పడి వ్యవసాయం సాగు చేసుకుంటున్న రెండెకరాలలో పంట పూర్తిగా నష్టం చేకూరుతుందని, సీడ్ కంపెనీ యజమానికి పలుమార్లు మొరపెట్టుకున్న పట్టించు కోకపోవడం లేదని వివరించారు. పంట పొలాల వద్ద చట్ట విరుద్ధంగా సీడ్ కంపెనీ నిర్మాణం చేపట్టి కొనసాగుతున్న సీడ్ కంపెనీ పై చర్యలు తీసుకుని తగు న్యాయం చేయాలని రైతు దాసరి రాధాకృష్ణారెడ్డి జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## విహెచ్‌పి ఆధ్వర్యంలో రక్తదాన,రక్త వర్గీకరణ శిబిరం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



విశ్వహిందూ పరిషత్ ,బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో స్థానిక జగిత్యాల పట్టణంలోని శ్రీచైతన్య డిగ్రీ కాలేజీలో దదిచీ రక్తదాన శిబిరం, రక్త వర్గీకరణ కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. అయోధ్యలో 1992లో కర సేవకులు కళంకిత కట్టడాన్ని తొలగించిన రోజును మొట్టమొదటిగా అమరులైన కొఠారి సోదరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా లక్షలాది కార్యకర్తలు దదిచీ రక్తదాన శిబిరాలను నిర్వహించి లక్షా 30 వేల యూనిట్ల రక్తాన్ని ఇవ్వడం జరుగుతుందని అందులో భాగంగా శనివారం రోజున జగిత్యాల పట్టణంలో బజరంగ్‌దళ్ కార్యకర్తలు యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్, ప్రాంత గోరక్ష టోలి ప్రముఖ్ ఊట్కూరి రాధాకృష్ణరెడ్డి, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్, నగర అధ్యక్షులు జిట్టవేని అరుణ్, బజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్ కల్లెద రోహిత్, బజరంగ్‌దళ్ జిల్లా కళాశాల ప్రముఖ త్రిలోక్, రక్త వర్గీకరణకు సహకారం అందించిన మల్యాల శ్రీల్యాబ్ సంపత్‌కుమార్, విహెచ్‌పి కార్యకర్తలు, బజరంగ్‌దళ్ కార్యకర్తలు, యువతి, యువకులు పాల్గొన్నారు.

## సీ ఓ ఈ (ప్రతిభ ) కేంద్రంలో గ్రంథాలయ వారోత్సవాలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :
కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అల్గునూర్ ఎనిమిదవ డివిజన్ లో గల సీ ఓ ఈ( ప్రతిభ ) కేంద్రంలో శనివారం బాలల దినోత్సవం సందర్భంగా గ్రంథాలయ వారోత్సవాలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గ్రంథాలయ పితామహుడు ఎస్సార్ రంగనాథన్ పై విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించటం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు వి ఎం జె ట్రస్ట్ మెట్టుపల్లి ఆధ్వర్యంలో వి. లింగయ్య జె ఎల్ విద్యార్థులకు గణితం మెటీరియల్ విద్యార్థులకు తన స్వంత ఖర్చులతో అందజేశారు విద్యార్థులు గ్రంథాలయానికి 100 హిందూ ఇన్ స్కూల్ మ్యాగజిన్ అందించారు. సుస్మిత, వైస్ ప్రిన్సిపాల్ శివ ప్రసాద్, జీ. అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:



కరీంనగర్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ లో శనివారం బాలల దినోత్స వాన్ని నిర్వహించారు.. విద్యార్థులు అబ్యాన్ తాలిబ్, కియానా అగర్వాల్ చేసిన వెచ్చని స్వాగత ప్రసంగంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. విశిష్ట అతిథి అయన డా. మమతారెడ్డిని పాఠశాల వారు ప్రత్యేక సత్కార కార్యక్రమంతో సత్కరించారు. యువ విద్యార్థులు సజీవమైన కిండర్ గార్టెన్ డ్యాన్స్‌తో ప్రదర్శనలను ప్రారంభించారు. తల్లిదండ్రులు కూడా క్లాసికల్ డ్యాన్స్ , ఇన్‌స్ట్రుమెంటల్ పెర్ఫార్మెన్స్‌లతో తమ ప్రతిభను ప్రదర్శించారు.. విద్యార్థులు తమ వెంట్రిలోకిజం షో , మ్యా జిక్ షోతో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన రాష్ట్ర టాస్క్ ఫోర్స్ డిప్యూటీ డైరెక్టర్ అడ్మిన్ అధికారి కృష్ణవేణి

తంగళ్ళపల్లి, నవంబర్ 16, ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ, తంగళ్ళపల్లి, నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను (మెడిసిన్ ఆడిట్) రాష్ట్ర టాస్క్ ఫోర్స్ డిప్యూటీ డైరెక్టర్ అడ్మిన్ అధికారి కృష్ణవేణి, జిల్లా వైద్యాధికారి వసంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా మందులు నిల్వ ఉండే జిల్లా స్టోర్ ను సందర్శించి జిల్లాలో ఎంతవరకు మందులు అందుబాటులో ఉన్నాయని ఆరా తీశారు. మందులు స్టాక్ లిస్టును ఆన్లైన్లో, ఆఫ్లైన్లో కూడా వెరిఫై చేశారు. నేరెళ్ల ,తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సందర్శించి మందుల లిస్టును ఆన్లైన్లో చూసి, ఆఫ్లైన్లో మందులను ఆడిట్ చేసినారు. ఈ కార్యక్రమంలో ఆర్ బిఎస్ కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నహిమ జోహన్, మందుల ఇంచార్జ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు..

## మడకలో ఇంటింటి కుటుంబ సర్వే

ఓదెల ప్రభాత వార్త:



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఓదెల మండలంలోని మడక గ్రామంలో పకడ్బందీగా నిర్వహిస్తున్న అధికారులు జనాభా లెక్కల కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని మడక మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఇదే సందర్భంలో దీని మీద వస్తున్నటువంటి దుష్ప్రచారాలను ఎవరు నమ్మకూడదని కుటుంబ సర్వే చేపట్టడం వలన ఎవరి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పోవు ఎవరు దీనిమీద భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదని ఇవి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నారని ఎంతో సాహసపేతమైనటువంటి ఈ కార్యక్రమాన్ని తీసుకున్న కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ మంచి పేరు వస్తుందన్నటువంటి ఆలోచనతోని వాళ్ళు దుష్ప్రచారాలు చేస్తున్నారని ఎవరి దుష్ప్రచారాలు నమ్మకుండా ఈ కార్యక్రమానికి అందరు సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోశిక రాజేశం నోముల మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ

పెద్దపల్లి ప్రభాతవార్త:



నిరుపేద వికలాంగులకు ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద వికలాంగులకు కృత్రిమ అవయవాలను పంపిణీ చేశారు. ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఐఎఎస్ పరికిపండ్ల నరహరి ఆదేశాల మేరకు భగవాన్ మహావీర్ సేవ సంస్థాన్ సహకారంతో పలువురికి కృత్రిమ అవయవాలను పెద్దపల్లి మండలంలోని బొంపల్లి గ్రామానికి చెందిన అరికిళ్ల రాములు, పెద్దపల్లికి చెందిన మల్లెత్తుల శంకరయ్య ప్రమాదవశాత్తు కాళ్ళు కోల్పోగా వారు ఆలయ ఫౌండేషన్ సభ్యులు కీర్తి నాగార్జున, తెల్ల రమేష్ బాబు, మిట్టపల్లి రాజేంద్ర లను సంప్రదించారు. కాళ్ళు కోల్పోయిన వారికి ఉచితంగా కృత్రిమ కాళ్ళు ఇప్పించేందుకు ఫౌండేషన్ సభ్యులు కృషి చేశారు. శనివారం వారికి కృత్రిమ కాళ్ళు అమర్చారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులకు మోటివేషన్ తరగతులు

గోదావరిఖని, ప్రభాతవార్త.
తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్లు అబ్బు రమేష్, దేవీ లక్ష్మీనర్సయ్యలు హోమ్‌సిక్, ఎగ్జామ్ ఫోబియా, యాక్టివిటీస్ ద్వారా విద్యార్థులకు ప్రోత్సాహం కల్పించడంపై స్పీచ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిరాజ్ తదితరులున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అబ్బు రమేష్‌ను ప్రిన్సిపాల్ అభినందించి, సన్మానించారు.

# గ్రూప్-3 పరీక్షల కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## బి.సత్య ప్రసాద్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జెఎన్టీయు కళాశాల సెంటర్‌ను శనివారం కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పరిశీలించారు. ఆదివారం, సోమవారం రోజున జరిగే గ్రూప్-3 పరీక్షకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తరగతి గదులను ఎగ్జామినేషన్ రూమ్‌లను పరిశీలించారు. పరీక్ష సెంటర్లు తరగతి గదులు హాట్ టికెట్ నెంబర్లు వేయాలని నిర్దేశించిన ప్రవేశ ద్వారాల మాత్రమే అనుమతించాలని ప్రవేశ గేట్ల దగ్గర హాల్ టికెట్ నెంబర్లు బోర్డులను ఏర్పాటు చేయాలని సెంటర్ కేంద్రాల్లో శానిటేషన్ కూడా పూర్తి చేయాలని తెలిపారు. ఎలాంటి అవాంతరాలు తావు లేకుండా సజావుగా జరిగే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, మధుసూదన్, డిఆర్డీవో, రఘువరన్, జెఎన్టీయు ప్రిన్సిపల్ రావు, ఎమ్మార్వో, ఎంపిడివో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# 19న దివ్యాంగుల ఆట పోటీల నిర్వహణ

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 19న దివ్యాంగుల ఆట పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల దివ్యాంగులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 నుంచి 17 సంవత్సరాలలోపు వయస్సు గల దివ్యాంగులకు ఒక కేటగిరిలో, 18 నుంచి 54 సంవత్సరాల వయస్సు గల దివ్యాంగులకు మరో క్యాటగిరిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల దివ్యాంగులు నవంబర్ 19న ఉదయం 8గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం పరేడ్ గ్రౌండ్‌కు హాజరు కావాలని తెలిపారు. అంధులకు పరుగు పందెం, షార్ట్ ఫుట్, చెస్ పోటీలకు, శారీరక వికలాంగులకు మూడు చక్రాల సైకిల్‌తో పరుగు పందెం, షాట్ ఫుట్, క్యారం బోర్డ్, మానసిక వికలాంగులకు, బదిరులకు పరుగు పందెం, షాట్ ఫుట్, క్యారం బోర్డ్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.

# మార్కెట్‌తో పోటీపడాలి.. వృద్ధిలోకి రావాలి



**- పరిశ్రమకు 66 లక్షల ఆర్వీఎం క్లాత్ ఆర్డర్ ఇస్తాం - నెరవేరిన 30 ఏండ్ల నూలు బ్యాంక్ కల**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ యజమానులు, ఆసాములతో కలెక్టరేట్‌లో సమీక్ష**

**- సమావేశంలో పాల్గొన్న చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామాయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 16, ప్రభాతవార్త:** సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మార్కెట్ తో పోటీ పడాలి.. మరింత వృద్ధిలోకి రావాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ స్థితిగతులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో యజమానులు, ఆసాములతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామాయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, టెస్కో జీఎం అశోక్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఆర్వీఎం కు సంబంధించి 66 లక్షల మీటర్ల క్లాత్ ఆర్డర్ ఇవ్వనున్నామని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలకు కావాల్సిన క్లాత్ ఆర్డర్ ఇప్పించేందుకు కృషి చేస్తున్నానని వివరించారు. మహిళా సంఘాల బాధ్యులకుఏడాదికి రెండు చీరలు ఇవ్వనున్నమని తెలిపారు. వీటికి సంబంధించిన డిజైన్లు పూర్తి అయ్యాయని, త్వరలో వాటికి అవసరమైన ఆర్డర్లు ఇస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి కోసం యార్న్ బ్యాంక్ ఏర్పాటుకు 50 కోట్లు మంజూరు చేశారని వెల్లడించారు. 80 శాతం క్రెడిట్ పై యార్న్ అందజేస్తామని, టెస్కో ఆద్వర్యంలో క్లాత్ సేకరిస్తామని తెలిపారు. కాటన్ వస్త్ర పరిశ్రమకు సహకారం అందిస్తామని, ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని పేర్కొన్నారు. విద్యుత్ సబ్సిడీ అంశం కూడా డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి తో చర్చిస్తామని ప్రకటించారు. సిరిసిల్లలో నిలిచిపోయిన పద్మశాలి భవనం పూర్తి చేసే విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. సిరిసిల్ల జిల్లా అభివృద్ధి ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగదని స్పష్టం చేశారు. అన్ని పనులు ముందుకు సాగుతాయని పేర్కొన్నారు. నేతన్నలకు ప్రభుత్వం అండగా ఉంటామని మనోధైర్యంతో ముందుకుసాగాలని ఆది శ్రీనివాస్ తెలిపారు. పరిశ్రమను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వివరించారు.

**20 వ తేదీన సీఎం రాక..** ఈ నెల 20 వ తేదీన మధ్యాహ్నం 12.30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పట్టణంలో సభ ఉంటుందని తెలిపారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని, పలు పనులు ప్రారంభిస్తారని ఆది శ్రీనివాస్ తెలిపారు.

**ఆధునికత వైపు వెళ్లాలి.. చేనేత జౌళి శాఖ కార్యదర్శి శైలజ రామయ్యర్..** సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ఆధునికత వైపు ముందుకు వెళ్లాలని చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 6 నెలల వరకు ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నదని తెలిపారు. మిగితా రోజుల్లో ప్రైవేట్ మార్కెట్ లో ఉపాధి పొందేలా ఆలోచన చేయాలని కోరారు. త్వరలో హోల్ సేల్ వ్యాపారులతో మీటింగ్ ఏర్పాటు చేస్తానని చెప్పారు. వారికి అవసరమైన క్లాత్ విషయమై చర్చిస్తామని ప్రకటించారు. యార్న్ బ్యాంక్ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వస్త్ర పరిశ్రమకు చెందిన రూ. 150 నుంచి 200 కోట్ల రూపాయల బకాయిలు విడుదల చేశామని, యార్న్ సబ్సిడీ కూడా విడుదల చేస్తున్నామని వివరించారు. మిగితా అన్ని సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, టెస్కో జీఎం అశోక్ రావు, హ్యాండ్ లూమ్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ సాగర్ తదితరులు పాల్గొన్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, ఎడ్యుకేషన్, మున్సిపల్ కార్పొరేషన్, అంతర్గాం, రామగుండం, జ్యోతి నగర్ ఎన్టిపిసి, సింగరేణి ప్రతినిధి.

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364